



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

తగ్గిన నేరాలు...

- పోలీసుల లెక్కల్లో
దేనిలోనూ కనిపించని
పెరుగుదల
- వివరాలు వెల్లడించిన డిజిపి

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కర్నూలు జిల్లా వ్యాప్తంగా గత మూడేళ్లలో జనవరి నుంచి మే వరకూ పోల్చుకుంటే ఈ ఏడాది నేరాలు తగ్గాయి. పోలీసుల లెక్కల ప్రకారం ఏ ఒక్క గణాంకాల్లోనూ పెరుగుదల కనిపించలేదు. నేర సమీక్షా సమావేశం సందర్భంగా డిజిపి కెవి.రాజేంద్రనాథ్‌రెడ్డి జిల్లాలో చోటుచేసుకున్న నేరాల వివరాలను మీడియాకు విడుదల చేశారు. 2020 జనవరి నుంచి మే వరకూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 5,354 కేసులు నమోదు కాగా 2021లో 3,673 కేసులు, 2022లో 2,836 కేసులు నమోదు కాగా ఈ ఏడాది కేవలం 2,828 కేసులు నమోదైనట్లు పోలీస్ అధికారిక లెక్కలు చెబుతున్నాయి. 2020లో హత్యలు 14 చోటు చేసుకోగా 2021లో 17 హత్యలు, 2022లో 22 హత్యలు జరిగాయి. ఈ ఏడాదిలో ఆ సంఖ్య 17కు తగ్గింది. వరకట్నం కోసం 2020లో 2 హత్యలు, 2021లో 1 హత్య, 2022లో 4 హత్యలు జరగ్గా ఈ ఏడాది ఎలాంటి కేసులూ నమోదు కాలేదు. హత్యాయత్నాలకు సంబంధించి 2020లో 14 కేసులు, 2021లో 26 కేసులు, 2022లో 36 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది ఆ సంఖ్య 18కి తగ్గింది. సాధారణ దొంగతనాలకు సంబంధించి 2020లో 55 కేసులు, 2021లో 108 కేసులు, 2022లో 151 కేసులు నమోదుకాగా ఈ ఏడాది ఆ సంఖ్య 77కు పరిమితం అయింది. రాత్రిపూట ఇళ్లను దోచుకోవడానికి సంబంధించి 2020లో 35 కేసులు, 2021లో 48 కేసులు, 2022లో 67 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది ఆ సంఖ్య 44కు తగ్గింది. అత్యాచార కేసులకు సంబంధించి 2020లో 2 కేసులు, 2021లో 5 కేసులు, 2022లో 5 కేసులు నమోదుకాగా ఈ ఏడాది కూడా 5 కేసులు నమోదయ్యాయి. మహిళలపై ఇతర నేరాలకు సంబంధించి 2020లో 186 కేసులు, 2021లో 183 కేసులు, 2022లో 274 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది ఆ సంఖ్య 136కి తగ్గింది. పోక్సో కేసుల్లో 3, 4, 5, 6 సెక్షన్లకు సంబంధించి 2020లో 5 కేసులు, 2021లో 3 కేసులు, 2022లో 9 కేసులు నమోదుకాగా ఈ ఏడాది కేవలం 4 కేసులు మాత్రమే నమోదైంది. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబంధించి 2020లో 63 కేసులు, 2021లో 66 కేసులు, 2022లో 59 కేసులు నమోదుకాగా ఈ ఏడాది 56 కేసులు నమోదయ్యాయి. కిడ్నాప్‌కు సంబంధించి 2020లో 1 కేసులు, 2021లో 4 కేసులు, 2022లో 15 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది ఆ సంఖ్య 3కు తగ్గింది.



మాట్లాడుతున్న డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

జిల్లాలో మొత్తం కేసులు

2020	5,354
2021	3,673
2022	2,836
2023	2,828

మరికొన్ని నేరాలు ఇలా...

నేరం	2020	2021	2022	2023
చీటింగ్	65	100	193	99
సైబర్ నేరాలు	44	15	24	12
రోడ్డు ప్రమాదాలు	109	154	160	87
లిక్కర్ కేసులు	669	677	563	401

పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి డిపిఆర్

- 'పర్యావరణ పర్యాటకం' హబ్‌గా కర్నూలు
- అడ్వెంచర్ టూరిజం'గా ఓర్వకల్లు
- జిల్లా ఇన్చార్జి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాను పర్యావరణ పర్యాటక నిలయంగా మార్చే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం కర్నూలు ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో సమావేశమై జిల్లా కలెక్టర్‌తో సమీక్షించారు. జిల్లాలో పర్యాటకాభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టుల ప్రతిపాదనలు, డిజైన్లు, డిపిఆర్‌లు 15 రోజుల్లోగా పూర్తవ్వాలని మంత్రి ఆదేశించారు. నగర శివారులో ఏర్పాటు చేస్తున్న విజయవనం (పుల్లయ్యపార్కు)పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విజయవనంలో పర్యాటక పరంగా మరిన్ని అభివృద్ధి పనుల నిర్వహణపై మంత్రి జిల్లా కలెక్టర్ తో చర్చించారు. ఇందుకు సంబంధించి రూ.10 కోట్ల నిధుల కోసం ప్రతిపాదనలు పంపాలని మంత్రి కలెక్టర్‌కు సూచించారు. విజయవనాన్ని ఆధునిక హంగులతో ప్రజలను ఆకర్షించేలా తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. వాకింగ్ పాత్, సైక్లింగ్ పాత్, యోగా సెంటర్, స్క్రీన్, సౌండ్ అండ్ లైట్ వ్యవస్థ తో ఆంఫి థియేటర్లను అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసే దిశగా మంత్రి బుగ్గన మార్గనిర్దేశం చేశారు. వాకింగ్ పాత్ లో సిమెంట్ కు బదులు మట్టితో పూర్తి చేసేలా శ్రద్ధ వహించాలన్నారు. విజయవనం పార్కును అందంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. అవసరమైతే ఢిల్లీ లోని నెహ్రూ పార్క్, లోధిగార్డెన్, హైదరాబాద్‌లోని పాలపిట్ట, కెబిఆర్ పార్కులను సందర్శించి ఉత్తమమైన సౌకర్యాలను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. విజయ వనం పార్కు పనులు వేగంగా జరిగేందుకు కలెక్టర్ ఛైర్మన్‌గా వహించేలా 'డెవలప్మెంట్ సొసైటీ'ని ఏర్పాటు చేయాలన్నారు. విజయవనం పార్కు పక్కనే టూరిజం శాఖకు సంబంధించిన 10 ఎకరాల విస్తీర్ణంలో కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఇక్కడే వే సైడ్ రెస్టారెంట్, ఇతర పర్యాటక వసతులను ఏర్పాటు చేయాలని మంత్రి టూరిజం అధికారులను ఆదేశించారు. ధైర్య, సాహసాల టూరిజం ప్రాంతంగా ఓర్వకల్లును అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ మంత్రికి వివరించారు. రాక్ క్లైంబింగ్, స్కై సైక్లింగ్ వంటి ప్రాజెక్టులను పిపిపి మోడల్ లో అభివృద్ధి చేసేలా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి బుగ్గనకు కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం ట్రెండీగా ఉన్న ట్రాన్స్‌పరెంట్ బబుల్ టెంట్లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. ఎస్‌పి జి.కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఎఫ్‌ఒ శివశంకర్ రెడ్డి, జిల్లా టూరిజం అధికారి విజయ, డివిజనల్ టూరిజం మేనేజర్ చంద్రమౌళి రెడ్డి పాల్గొన్నారు.

3 నెలల్లో ట్రయల్స్ పూర్తి

- 66 శాతం కేసుల్లో శిక్షలు - డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

అన్ని కేసుల్లో మూడు నెలల్లోపు ట్రయల్స్ పూర్తి అవుతున్నాయని, 66 శాతం కేసుల్లో శిక్షలు పడుతున్నాయని డిజిపి కెవి.రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. కర్నూలు జిల్లా పోలీస్ కార్యాలయంలో కర్నూలు, నంద్యాల జిల్లాల నేర సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో డిజిపి మాట్లాడారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో నేరాలపై సమీక్ష చేశామని, నేరాలు గణనీయంగా తగ్గాయని తెలిపారు. హత్యలు, హత్యాయత్నాలు, దొంగతనాలు తగ్గాయన్నారు. కర్నూలు జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై నేరాలు అదే విధంగా ఉన్నాయని, నంద్యాల జిల్లాలో తగ్గుముఖం పట్టాయని తెలిపారు. దిశ యాప్ విశేషంగా వాడటం, కేసులను సీరియస్‌గా తీసుకోవడంతో మహిళలపై నేరాలు తగ్గుముఖం పట్టాయన్నారు. గ్రామ, వార్డు మహిళా పోలీసుల సేవలను వీలైనంత మేరకు వినియోగించుకోవాలనుకున్నా మన్నారు. మహిళా పోలీసుల వల్ల గుర్తుతెలియన మృతదేహాలను గుర్తించగలుగుతున్నామని, మిస్సింగ్ కేసులను ఛేదిస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలపై నేరాలు ఎక్కడా పెరగలేదని, తమ దగ్గర రికార్డ్ ఉందని విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు డిజిపి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయ నడం సరికాదని, తమ దగ్గర లెక్కలు ఉన్నాయని చెప్పారు. ప్రతి సంవత్సరం సంఖ్య తగ్గుతూ ఉందన్నారు. ఆరోపణలు చేసే వారికి ఆధారాలతో సహా సమాధానం ఇస్తామన్నారు. అనంతరం పలు కార్యక్రమాలను విజయవంతం చేసిన మహిళా పోలీసులకు ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులను అందజేశారు. కర్నూలు రేంజ్ డిఐజి సెంథిల్ కుమార్, కర్నూలు ఎస్‌పి కృష్ణకాంత్, నంద్యాల ఎస్‌పి రఘువీర్‌రెడ్డి పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాలు అందజేస్తున్న డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి



డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దాడుల పట్ల స్పందించండి

- డిఆర్‌ఒకు వామపక్షాల వినతి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

దళితులు, గిరిజనులు, మహిళలు, మైనారిటీలపైన జరుగుతున్న దాడులపట్ల స్పందించి అడ్డుకట్ట వేయాలని వామపక్ష పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఈ మేరకు జిల్లా రెవిన్యూ అధికారికి సిపిఎం, సిపిఐ, నగర కార్యదర్శులు ఎం.రాజశేఖర్, రామకృష్ణ రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జగన్నాథం, ఎస్‌యుసిఐ జిల్లా నాయకులు నాగన్న, కెవిపియస్, డిహెచ్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎండి. ఆనంద్ బాబు, సి.మహేష్, రైతుకూలి సంఘం జిల్లా అధ్యక్షులు అర్లప్ప, పి డి యస్ యు రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, సీపీఐ సహాయ కార్యదర్శి శ్రీనివాసరావ్, మల్లికార్జున లతో కలిసి వినతి పత్రం ఇచ్చారు. నాలుగేళ్ల కాలంలో దళితులపై దారుణమైన దాడులు జరిగాయన్నారు. తన మోసాలను ఎక్కడ బయట పెడతాడోనన్న భయంతో ఎమ్మెల్సీ అనంత బాబు దళితుడైన తన డ్రైవర్ సుబ్రహ్మణ్యంను అతికిరాతకంగా చంపి ఇంటికి పార్సల్ చేసి ఇచ్చాడన్నారు. కరోనా సందర్భంగా మాస్కులు అడిగిన డాక్టర్ సుధాకర్‌ను పిచ్చోడిని చేసి రోడ్డుకీడ్చి మరీ చంపారన్నారు. కులాంతర వివాహం చేసుకున్నందుకు కర్నూలు జిల్లా ఆదోని పట్టణం లో పట్టపగలు దళితుడైన డాక్టర్ బుడ్డన్న ను అతి కిరాతకంగా నరికి చంపారని తెలిపారు. మొన్నటికి మొన్న బాపట్ల జిల్లాలో తన అక్కను అల్లరి చేయకండని అడిగినందుకు 14 యేళ్ల అబ్బాయిని నిలువునా పెట్రోల్ పోసి తగలబెట్టారాన్నారు. గోనెగండ్ల మండలం, గంజహళ్లి గ్రామం లో 14 సంవత్సరాల బాలికపై అత్యాచారం చేస్తే, అందుకు సహకరించిన ముగ్గురు నిందితులను నేటికీ అరెస్ట్ చేయలేదంటే, దాడులపట్ల ఎంత నిర్లక్ష్యం కొనసాగుతోందో అర్థమవుతుందన్నారు. దాడుల పట్ల కలుగజేసుకుని నియంత్రించచక పోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలను నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.

పేదలకు ప్రభుత్వ భూమి పంచాలి

- ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో భూపోరాటం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వ భూములను పంపిణీ చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. కలూరు మండలం బొల్లవరం గ్రామంలో భూ పోరాటాన్ని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ చెట్టుకొట్టి ప్రారంభించారు. మంగళవారం కల్లూరు మండలం బొల్లవరం గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో జెండాలు చేత పట్టి ప్రభుత్వ భూముల్లోని చెట్లు నరికి భూమి లేని పేదలందరూ సాగు చేయుటకు శ్రీకారం చుట్టారు. వారందరికీ జి.రామకృష్ణ, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎ.కృష్ణ, సిఐటియు మండల కార్యదర్శి కె. మధు, రైతు సంఘం మండల నాయకులు హరిబాబు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొల్లవరం గ్రామంలో సర్వే నంబర్ 1లో సుమారు 100 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. దళిత బడుగు బలహీన వర్గాలకు చెందిన భూమిలేని నిరుపేదలు సాగుకు సిద్ధమయ్యారని అన్నారు. తక్షణమే పట్టాలు ఇచ్చి హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. పేదలకు భూములు ఇవ్వాల్సింది పోయి గ్రామంలో బడాబాబులు ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని అనుభవిస్తున్నారని విమర్శించారు. కబ్జాకోరులకు ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారుల సంపూర్ణ మద్దతు ఉందని అన్నారు. పేదలు సెంటు భూమి ఆక్రమించినా అధికారులు పోలీసులు వాలి జైళ్లకు పంపుతామని బెదిరించే పరిస్థితి ఉందని అన్నారు. బొల్లవరంలో పేదలందరూ కుల, మత, రాజకీయా లకతీతంగా ఐక్యం కావాలన్నారు. బెదిరింపులకు తలవంచకుండా భూ పోరాటం నిర్వహించి పట్టాలు సాధించుకోవాలన్నారు. రైతుసంఘం ఇతర ప్రజాసంఘాలు, వామపక్ష పార్టీల మద్దతు ఉంటుందన్నారు. పోలీసులు దౌర్జన్యానికి పాల్పడితే ప్రతిఘటిస్తామన్నారు. బొల్లవరంలో సెంటు భూమి లేని వారు వందలాదిమంది ఉన్నారన్నారు. మార్తమ్మ, బోయ చంద్ర, కె.శాలు, మధుసూదన నాయుడు, గిరిబాబు, బోయ సూరి, శాంతమ్మ పాల్గొన్నారు.



ప్రభుత్వ భూముల్లో చెట్లు కొట్టి సాగును ప్రారంభిస్తున్న రామకృష్ణ



జిజిహెచ్‌లో పనులన పరిశీలిస్తున్న ఎపి రాష్ట్ర సమగ్ర కేన్సర్ కేర్ టీం

జిజిహెచ్‌లో పర్యటించిన ఎపికేన్సర్ కేర్ బృందం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : జిజిహెచ్‌లో ఎపి రాష్ట్ర సమగ్ర కేన్సర్ కేర్ టీం సభ్యులు మంగళవారం పర్యటించారని ఆసుపత్రి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర రెడ్డి తెలిపారు. డాక్టర్ సి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్య శాలను ఐదుగురు సభ్యుల బృందం స్టేట్ క్యాన్సర్ యూనిట్‌ను తనిఖీ చేసిందని తెలిపారు. స్టేట్‌కేన్సర్ యూనిట్ ఒపి, ఐపి విభాగాలలో జరుగుతున్న పనులను పరి శీలించారు. స్టేట్ క్యాన్సర్ యూనిట్ సివిల్ వర్క్ , బిల్డింగ్ పనుల పురోగతిని పరిశీలించారు. స్టేట్ కేన్సర్ విభాగంలోని సర్జరీ ఆంకాలజీ విభాగం, డయాగ్నోస్టిక్ బ్లాక్ రేడియాలజీలో సిటీ, ఎంఆర్ఐ, మెమోగ్రఫీ, పెథాలజీ, బయో కెమిస్ట్రీ విభా గాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి జిజిహెచ్‌ఆర్‌ఎంఒ డాక్టర్ వెంకట రమణ, క్యాన్సర్ విభాగపు వైద్యులు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ ఉమామహేశ్వర రెడ్డి, ఎపి క్యాన్సర్ స్టేట్ కేర్ నోడల్ అధికారి రమేష్‌బాబు, ఎపిప్లానింగ్ అండ్ డిజై నింగ్ కన్సల్టర్ దేవరాజ్ సింగ్, ఎపిఎంఎస్ ఐడి కన్సల్టెంట్, రణధీర్ పాటక్, అజేష్ నా యర్, ఎపిఎంఎస్ ఐడిసి బయోమెడికల్ ఇంజనీర్, సందీప్ రెడ్డి ఎపి ఎమ్మెస్ ఐ డిసిడిఇ ఇంజనీర్లు, ఎస్ఇ రమేష్ రెడ్డి, ఇఇ శ్రీనివాస్ రెడ్డి, రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ హాకీకి బోయ హిమబిందు

ప్రజాశక్తి-కర్నూలు స్పోర్ట్స్

జాతీయ హాకీ పోటీలకు కర్నూలు జిల్లా గార్గయపురానికి చెందిన హిమ బిందు ఎంపికైంది. హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో యల మంచిలిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో అద్భుత ప్రతిభ కనపరచిన కర్నూలు గార్గేయపురం విద్యార్థి బోయ హిమబిందు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యిందని హాకీ సంఘం రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ తెలిపారు. హిమబిందు ఈ నెల 28 నుండి జులై 7 వరకు , ఒరిస్సా రాష్ట్రంలోని రూర్కెట్లలో జరిగే 13వ హాకీ ఇండియా జూనియర్ ఉమెన్ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటుందని జిల్లా కార్యదర్శి దాసరి సుధీర్ తెలిపారు. గార్గేయపురం గ్రామంలో బోయ హిమబిందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో 418 మార్కులు సాధించిందని, ఆమె తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, చంద్రమ్మ సహకారం ఉందన్నారు. తండ్రిఆటో డ్రైవర్ అని హిమబిందు తన 6వ తరగతి నుండే హాకీ ప్రాక్టీస్ చేసి వ్యాయమ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు శిక్షణలో దాదాపు ఐదు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్నదని తెలిపారు. ఇప్పటికే పాఠశాలలో హాకీలో ఇప్పటికే 65 మంది రాష్ట్రస్థాయిలోనూ ఆరుగురు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నారు. విద్యార్థులకు హాకీలో శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు కృషిని ప్రధానోపాధ్యాయుడు వెంకటట్రాముడు అభినందించారు.



పాఠశాల హెచ్, పిడితో హిమబిందు

రూ.4 కోట్ల ప్రజాధనం వృధా

పట్టణ పౌర సంక్షేమ సంఘం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

వారం రోజులుగా నగర ప్రధాన రోడ్ల పక్కనున్న బస్ సెంటర్లను మున్సిపల్ అధికారులు కూల్చి వేస్తుంటే... అడ్డుకోవాల్సిన అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు కొత్తగా బస్సు షెల్టర్లు నిర్మించేందుకు ఆమోదించినట్లు తెలిసింది. దీనివల్ల రూ.3 నుంచి నాలుగు కోట్ల వరకు ప్రజాధనం వధా అయ్యే ప్రమాదం ఉందని పట్టణ పౌర సంక్షేమ సంఘం (పిపిఎస్‌ఎస్) రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేని పుల్లారెడ్డి, నగర నాయకులు ఎం.నాగరాజు, ఎస్.చాంద్ బాషా, ఎ. వెంకటేశ్వర్లు తెలిపారు. సంఘం ప్రతినిధి బృందం మంగళవారం వెంకటరమణ కాలనీ అశోక్‌నగర్, ఐదు రోడ్ల కూడలి, ఎస్‌టిబిసి కాలేజీ, మెడికల్ కాలేజీ ప్రాంతాల్లో కూలగొట్టిన బస్ షెల్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరం అందంగా ఉండాలనే పేరుతో అభాగ్యులు కూర్చునే సెంటర్లను తొలగించడం బాధాకరమన్నారు. పారిశుధ్య సమస్యను పరిష్కరించాల్సిన వాళ్లే ఆ పేరుతో కూల గొడు తున్నట్లు తెలిసింది. అడ్డుకోవాల్సిన మున్సిపల్ కార్పొరేషన్ ప్రజా ప్రతినిధులు కొత్తగా బస్సుసెల్టర్ నిర్మించేందుకు స్టాండింగ్ కమిటీలో ఆమోదం తెలిపినట్లు తెలిసింది. అధికారులు కూలగొడుతుంటే అడ్డు కోవాల్సిన అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు ఆమోదించడం వల్ల ప్రజాధనం వృధాతోపాటు ప్రభుత్వానికి చెడ్డ పేరొస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ప్రజాధనం వధా కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పర్యటనలో సివి వర్మ, ఎల్. అబ్దుల్ నయూం, ఎ. విశ్వనాథ్, గోపీనాథ్, ఎల్లప్ప పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఇ.పుల్లారెడ్డి, నాగరాజు తదితరులు

అమెరికాకు వెళ్తున్న కర్నూలు మేయర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : నగర మేయర్ బివై.రామయ్య మంగళవారం అమెరికాకు పయనమయ్యారు. అమెరికాలోని డల్లాస్ నగరంలో ఈనెల 30 నుండి జూలై 2 వరకు తెలుగు వారికి వెన్ను దన్నుగా నిలిచే నార్త్ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (నాట) నిర్వహించనున్న మహాసభలకు మేయర్ హాజరు కానున్నారు. తిరిగి ఆయన జూలై 21న కర్నూలు నగరానికి చేరుకోనున్నారు. మంగళవారం మేయర్‌కు ఆయన క్యాంపు కార్యా లయంలో పలువురు కార్పొరేటర్లు, అధికారులు, వైసిపి నాయకులు వీడ్కోలు పలికారు.



వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో వైద్య, ఆరోగ్య శాఖ కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ ఆదోని ఏరియా ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండడం లేదన్నారు. ఆదోని సబ్ కలెక్టర్ తనిఖీల్లో గుర్తించి కలెక్టర్ దృష్టికి తెచ్చారన్నారు. వైద్యులు తప్పనిసరిగా రోగులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. ఆదోనిలోనే నివాసం ఉంటున్నారా, లేక బయటి ప్రాంతాల నుండి వస్తున్నారా అని ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ లింగన్నను కలెక్టర్ ఆరా తీశారు. ఆదోనిలోనే నివాసం ఉంటున్నారని ఆయన సమాధానం ఇచ్చారు. హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ నిధులతో ఆదోని ఆస్పత్రిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని గతంలో చెప్పాను కదా, ఇంకా ఎందుకు చేయించ లేదని ప్రశ్నించారు. మరమ్మతులు చేయిస్తున్నామని సూపరింటెండెంట్ వివరణ ఇచ్చారు. ఆసుపత్రిలో టాయ్లెట్స్ నిర్మాణంపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. పనులు పురోగతిలో ఉన్నాయని సూపరింటెండెంట్ సమాధానం ఇచ్చారు. ఎంసిహెచ్ ఆదోనికి గర్భవతులకు స్కానింగ్ కోసం ఎక్కువ సమయం ఎందుకు పడుతోందని, ఎంత మంది స్కానింగ్‌కు వస్తున్నారని కలెక్టర్ ప్రశ్నించారు. రెండు స్కానింగ్ యంత్రాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, దాదాపు 300 మంది వరకు వస్తారన్నారు. అందర్నీ ఒకే రోజు కాకుండా నిర్దేశించిన తేదీల్లో రోజుకు కొంత మంది వచ్చేలా ఆశా, ఎఎన్ఎంల ద్వారా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. అదే విధంగా అక్కడ ఫ్యాన్స్, లైట్స్‌పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎమ్మిగనూరు, పత్తికొండ, కోడుమూరు, ఓర్వకల్ ఆస్పత్రుల్లో వైద్య సిబ్బంది భర్తీ గురించి సంబంధిత అధికారులు ప్రస్తావించారు. అందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిసిహెచ్‌ఎస్‌ను ఆదేశించారు.

సెప్టెంబర్ 15 నాటికి పూర్తి చేయాలి

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలను సెప్టెంబర్ 15 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. పంచాయతీ రాజ్ అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సమీక్షించారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పార్టీలకు అతీతంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ.హఫీజ్ ఖాన్ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమ నిర్వహణలో భాగంగా మంగళవారం కర్నూలు నగరం లోని 13వ వార్డు 31వ సచివాలయం ఈశ్వర్ నగర్, అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్, గిప్సాన్ నగర్, అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్ లో ఉన్న ప్రతి షాపుకు వెళ్లి..ప్రభుత్వ పథకాలను వివరిస్తూ...ప్రజా సమస్యలు తెలుసుకుంటూ.. ఆప్యాయంగా ప్రజలును పలుకరించారు. ఆయన మాట్లాడుతూ... సంక్షేమ పథకాల రారాజు సీఎం జగన్ అని అన్నారు. ముఖ్యమంత్రి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అమలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వాన్ని, జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్, స్థానిక వార్డ్ కార్పొరేటర్ విజయ్ లక్ష్మి, డిప్యూటీ మేయర్ అరుణ, వైసిపి వార్డ్ ముఖ్య నాయకులు లక్ష్మణ్ నాయుడు, ఏలియా, గోపి, మైకేల్ అరుణ్, కన్వీనర్లు, ఆర్.పి లు, సచివాలయం సిబ్బంది, అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





సి బెళగల్‌లో ఖరీఫ్ సాగుపై సమీక్షలో మాట్లాడుతున్న ఎడిఎ

పరిస్థితులకు బట్టి సాగు చేసుకోవాలి : ఎడిఎ

ప్రజాశక్తి-సి బెళగల్

ప్రస్తుతం ఈ ఏడాది ఖరీఫ్‌లో వర్షాబావ పరిస్థితులు ఎదురయ్యాయని వాటికనుగుణంగా పంటలను సాగు చేసుకోవాలని ఎడిఎ సాలూరెడ్డి రైతులకు సూచించారు. మంగళవారం వ్యవసాయ కేంద్రంలో ఎఒ మల్లేష్ కుమార్ అధ్యక్షతన ఖరీఫ్ సాగుపై సమీక్షించారు. ఈ ఏడాది వాతావరణం అనుకూలించినట్లు లేదని, అదును దాటినా వర్షం రావడంలేదని పేర్కొన్నారు. అందుకే తక్కువ పెట్టుబడితో వర్షాభావానుకూల సాగు మేలని, అధిక పెట్టుబడులు పెట్టి ఆదాయ పంటలు సాగు చేయవద్దని అన్నారు.

సంగాలలో వైభవంగా చప్పలమ్మ పండుగ

ప్రజాశక్తి-సి బెళగల్

మండలంలోని సంగాలలో గ్రామ పెద్దల సమక్షంలో భక్తులు, గ్రామస్తులు చప్పలమ్మ పండుగ ఉత్సవాలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి పిండి వంటలను సిద్ధం చేసుకొని కాగులతో ఆలయం దగ్గరికి ఊరేగింపుగా వెళ్లారు. అక్కడే నైవేద్య వంటకాలను ఉచితంగా చేపట్టడం ఆనవాయితీగా చేశారు.

టమోటా@100

- ప్రభుత్వాలు కొనుగోలు చేసి ఆదుకోవాలి

ప్రజాశక్తి - హోళగుంద



కిలో టమోటా ధర రూ.100లకు చేరింది. పెరిగిన టమోటా ధరలు సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారాయి. రెండేళ్లుగా టమోటా ధరలు రూ.70, 80 వరకు పలికాయి. ఏకంగా రూ.100లకు చేరుకోవడం ఇదే మొదటిసారి. పంట పండించిన రైతులు, వ్యాపారుల మధ్య దళారులు, కమీషన్ ఏజెంట్లు ఉండడం వల్ల కూరగాయల ధరల అమాంతం పెరిగిపోతున్నట్లు సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అర కిలో టమోటా తీసుకెళ్తే రెండు పూటలు కూడా సరిపోవడం లేదని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప ప్రజల సమస్యలపై స్పందించడం లేదు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజల సొమ్ముతో ఉచితాలు ప్రకటించడం బాధాకరమని సామాన్యులు వాపోతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి నేరుగా రైతుల నుంచి టమోటా కొనుగోలు చేసి తక్కువ ధరకు టమోటాతో పాటు వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు అందించాలని కోరుతున్నారు.

డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలి

- ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని



గోడపత్రికను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆదోనికి మంజూరు చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ కళాశాలలో ప్రవేశం పొందాలని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి కోరారు. మంగళవారం కళాశాలకు సంబంధించిన బ్రోచర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మూడు కోర్సులతో డిగ్రీ కళాశాలను మంజూరు చేసిందని తెలిపారు. రాష్ట్రంలో మొదటిసారి మంజూరు చేస్తే కేవలం ఒక్క కోర్సు మాత్రమే ఇస్తారని, ఆదోనికి ముఖ్యమంత్రి మూడు కోర్సులతో డిగ్రీ కళాశాలను మంజూరు చేశారని వివరించారు. కళాశాలకు కావాల్సిన అధ్యాపకులు, ల్యాబ్‌లు, ఇతర వసతులను త్వరలోనే పూర్తిస్థాయిలో మంజూరు చేస్తామని, ఈ ఏడాది కళాశాల తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పట్టణంలోని బాలికల ప్రభుత్వ కళాశాలలో నిర్వహించాలా, లేక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించాలా, ఉన్నత పాఠశాల భవనంలో అద్దె ఇచ్చి నిర్వహించాలా అని చర్చిస్తున్నట్లు చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ... బిఎ ఎకనామిక్స్ 40 సీట్లు, బికాం 60, సైన్స్ బొటని 40 సీట్లు కేటాయించినట్లు తెలిపారు. అధ్యాపకులు న్యూటన్ రాజ్, నూర్జహా, హరిత, మద్దిలేటి పాల్గొన్నారు.

మైనార్టీలను ఆదుకుంటున్న సిఎం

- రాష్ట్ర మైనారిటీ సలహాదారులు హబీబుల్లా



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మైనార్టీల అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అండగా నిలిచారని వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ సలహాదారులు హబీబుల్లా తెలిపారు. మంగళవారం ఎంపిడిఒ కార్యాలయంలో మైనార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముస్లింల సామాజికాభివృద్ధికి, ఆర్థికాభివృద్ధికి అడ్డంకులను జగనన్న ప్రభుత్వం తొలగించిందని తెలిపారు. గడిచిన నాలుగేళ్లలో డిబిటి ద్వారా వివిధ పథకాల కింద 34,17,199 లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ.11,896 కోట్లు జమ చేసిందని, నాన్ డిబిటి కింద కొన్ని రూ.వేల కోట్లు మైనారిటీలకు అందించిందని చెప్పారు.

ప్రయివేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

గోనెగండ్ల : అక్రమ అడ్మిషన్లకు పాల్పడుతున్న ప్రయివేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. మంగళవారం గోనెగండ్లలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వీరన్న మాట్లాడారు. ప్రయివేట్ పాఠశాలల్లో అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని, ఈ విషయం తెలిసినా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఖాజా, ఉపాధ్యక్షులు నంది కుమార్, సహాయ కార్యదర్శులు మురళీ, సలీం, నాయకులు వీరాంజిని, మనోహర్, మోహన్, చిరంజీవి, ఛత్రపతి, మంజునాథ్, శంకర్ పాల్గొన్నారు.

తాగునీటి కోసం రోడ్డెక్కిన ప్రజలు

- 5 గంటలు బైఠాయింపు
- స్తంభించిన రాకపోకలు

ప్రజాశక్తి - కౌతాళం

తాగునీటి కోసం గ్రామస్తులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేపట్టారు. మండలంలోని ఎరిగేరి గ్రామంలో మంగళవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. కౌతాళం, ఉరుకుంద నుంచి ఆదోని వైపు, కుంటనహాళ్, బదినేహాళ్ నుంచి ఆదోని వైపు, ఆదోని నుంచి మండలంలోని గ్రామాల వైపు రాకపోకలు స్పందించాయి. రోడ్డుపై సుమారు కిలోమీటరు వరకు వాహనాలు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. హనువాలు సమ్మర్ స్టోరేజ్ ద్వారా ఎరిగేరి గ్రామానికి తాగునీరు సరఫరా కావాల్సి ఉంది. గత 20 రోజుల నుంచి తాగునీటి సరఫరా సరిగ్గా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య నాయకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్తులందరూ కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి, ఎంపిడిఒ సుబ్బరాజు, ట్రెయినీ డిప్యూటీ కలెక్టర్ రమణ కాంత్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినా ప్రజల ఆగ్రహం చల్లారలేదు.

అధికారులతో వాగ్వాదం : ప్రజలు తాగునీరు అందక కష్టాలు పడుతుంటే అధికారులు నిర్లక్ష్యం వహించడం తగదని ప్రజలు అధికారులతో వాగ్వాదానికి దిగారు. 'మేము తాగుతున్న నీరు మీరు తాగుతారా' అని అధికారులను నిలదీశారు. ప్రజలకు తాగునీరు అందించడం చేతకాదని ఒప్పుకోవాలని, ప్రజల నుంచి చందాలు వసూలు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించుకుందామని ప్రజలు అధికారులపై ఆగ్రహించారు. అధికారులు తర్జనభర్జన చేసి తాగునీటి సమస్య పరిష్కారానికి సంబంధిత గ్రామ నాయకులతో చర్చించారు. వైసిపి నాయకుడు నీలకంఠ రెడ్డి మాట్లాడుతూ... సమ్మర్ స్టోరేజ్ అడుగంటి పోయాయని, విద్యుత్ సమస్య వల్ల తాగునీటి సమస్య ఏర్పడిందని తెలిపారు. ఈ మాటలతో కూడా ప్రజలు ఏకీభవించలేదు.



ఆందోళన నిర్వహిస్తున్న ప్రజలు, నాయకులు

తాగునీటి సమస్య పరిష్కారం చేసే వరకు ఆందోళన విరమించబోమని భీష్మించి ప్రజలందరూ రోడ్డుపై కూర్చున్నారు. ఆందోళన ఉధృతమవుతున్న తరుణంలో ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ఇటు నాయకులతో, అధికారులతో, మరోవైపు ప్రజలతో సమస్య పరిష్కారానికి చర్చలు జరిపారు. ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేస్తామని కచ్చితమైన హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారు. ఆందోళన విరమించడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

శ్రీమఠం హుండీ లెక్కింపు పూర్తి

మంత్రాలయం : ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠం హుండీ లెక్కింపు ప్రక్రియ పూర్తయినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్.కె.శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం స్థానిక శ్రీమఠం ఆవరణంలోని గురు రాజాంగణ సమావేశ భవనంలో దేవదాయ, శ్రీమఠం అధికారులు, సేవాదారుల సమక్షంలో హుండీ లెక్కింపును ప్రారంభించారు. జూన్‌లో రాఘవేంద్రస్వామి దర్శనార్థమై శ్రీమఠానికి వచ్చిన భక్తులు కానుకల రూపంలో హుండీలో వేసిన 27 రోజుల హుండీ ఆదాయాన్ని లెక్కించారు. నగదు రూపంలో రూ.2,89,96,295, బంగారం 57 గ్రాములు, వెండి 910 గ్రాములు వచ్చినట్లు తెలిపారు.

పేదల సంక్షేమం కోసమే 'జగనన్న సురక్ష'

ఆదోనిరూరల్ : పేదల సంక్షేమం కోసమే జులై 1 నుంచి 25 వరకు రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాల్లో 'జగనన్న సురక్ష' నిర్వహిస్తున్నట్లు ఆదోని టౌన్-2 కన్వీనర్ వెల్లాల మధుసూదన శర్మ తెలిపారు. మంగళవారం 11, 20, 26, 27వ మున్సిపల్ వార్డుల్లో ఛైర్మన్ బోయ శాంత, కౌన్సిలర్ వాసీం, వార్డు ఇన్‌ఛార్జీలు మధు, హాజీబాష అధ్యక్షతన 'జగనన్న సురక్ష' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎవరికైతే సంక్షేమ పథకాలు అందడం లేదో తెలుసుకుని వారి నుంచి పథకానికి అవసరమైన పత్రాలు తీసుకుని సచివాలయ సిబ్బందికి అందజేయాలని తెలిపారు. సచివాలయం సిబ్బంది ఇచ్చే టోకెన్ నెంబర్ లబ్ధిదారులకు తెలియజేయాలని చెప్పారు. ప్రభుత్వం నిర్ణయించిన తేదీల్లో సచివాలయంలో ఉన్నతాధికారులతో నిర్వహించే 'జగనన్న సురక్ష'కు లబ్ధిదారులను పిలుచుకొచ్చి ఉన్నతాధికారులతో తగిన సర్టిఫికెట్ ఇప్పించాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డికి, వైసిపి వై.జయమనోజ్ రెడ్డికి సహాయ, సహకారాలు అందించి, రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డిని గెలుపునకు సహకరించాలని కోరారు. అమిత్, సందీప్, నాయకులు బోయ నాగేంద్ర, మహబూబ్ బాషా, నూర్‌బాష, షాహిన, మారుతి, వెంకటేష్, దుర్గేష్ పాల్గొన్నారు. **పెద్దకడబూరు** మండలం చిన్నతుంబలం గ్రామంలో 'జగనన్న సురక్ష' నిర్వహించారు. తహశీల్దార్, ఇఒఆర్‌డి, ఎంపిడిఒ, పంచాయతీ సెక్రటరీ అయ్యప్ప రెడ్డి, ఎంపిటిసి



సచివాలయం సిబ్బందితో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

- పార్టీలకతీతంగా అర్హులకు సంక్షేమ ఫలాలు
- రూ.14 లక్షలతో నెల్లిబండలో ఓవర్ హెడ్ ట్యాంకు
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు

ప్రజాశక్తి - దేవనకొండ

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ఉపాధి, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ తెలిపారు. మంగళవారం మండలంలోని నెల్లిబండ, బండగట్టు గ్రామాల్లో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ముందుగా గ్రామ సచివాలయాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పని చేయాలని సూచించారు. వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం ద్వారా మంజూరైన రెండు ట్రాక్టర్లను, ఒక వ్యవసాయ పరికరాన్ని ఎఒ సురేష్ బాబు ఆధ్వర్యంలో రైతు సంఘాలకు పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నెల్లిబండ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.14 లక్షలు మంజూరు చేయించి గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించి ప్రతి ఇంటికీ తాగునీరందేలా చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు. మంత్రి సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, నారాయణస్వామి, జడ్‌పిటిసి కిట్టు, ఎంపిపి భర్త లుమాంబ, వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, వైసిపి నాయకులు నిజాలురెడ్డి, మద్దిలేటి నాయుడు, ప్రేమ్‌నాథ్ రెడ్డి, దివాకర్ నాయుడు, నారాయణరెడ్డి, మదన్‌మోహన్ రెడ్డి, సర్పంచి లలితమ్మ, గ్రామ నాయకులు మాంత్రికి వెంకటేష్, శ్రీరాములు, సుధాకర్ రెడ్డి, వెలమకూరు రామచంద్ర, కొత్తపేట బాబు పాల్గొన్నారు.

కప్పట్రాళ్ల బొజ్జమ్మ గైర్హాజరు

మండలంలో మంత్రి గుమ్మనూరు జయరామ్ సోమ, మంగళవారాల్లో బంటుపల్లి, చెల్లెల చెలిమెల, నెల్లిబండ, బండగట్టు గ్రామాల్లో నిర్వహించిన 'గడపగడపకు' కార్యక్రమానికి ఇటీవల టిడిపి నుంచి వైసిపిలో చేరిన ఆస్పరి మాజీ జడ్‌పిటిసి కప్పట్రాళ్ల బొజ్జమ్మ, ఆమె భర్త దేవనకొండ మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు గైర్హాజరు కావడంతో వైసిపి నాయకులు, కార్యకర్తల్లో చర్చ మొదలైంది. గైర్హాజరు విషయంపై రామచంద్ర నాయుడును ప్రశ్నించగా అనారోగ్యం కారణంగా హాజరు కాలేదన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గుమ్మనూరు జయరామ్

IN THE COURT OF THE Ist. ADDL. JUNIOR CIVIL JUDGE: ADONI.
O.S. No. 173/2020.

Between:
K.Buddappa. ...Plaintiff.
AND
K.George. ...Defendant.

SUMMONS TO DEFENDANT.

To
K. George,
S/o K. Rubenaiah,
Christian, aged about 44 years,
R/o H. No. 17/836,
New Gandhi Nagar, ADONI

Whereas the above named Plaintiff filed the above suit against the Defendant for passing a Decree in favour of the Plaintiff by recovery of the suit amount.

You are hereby directed to appear before this Hon'ble Court in-person or through a Pleader on 24-07-2023 at 10.30 A.M. Failing which the matter will be heard and decided in your absence.

By order of the Court.
J.VENKATESULU,
ADVOCATE FOR THE PLAINTIFF,
ADONI.

మహారాజ శ్రీ కర్నూలు డోన్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.243/2022 ఇన్ ఓ.యస్.నెం.108/2022
ఆవుల శివమ్మ వగైరా. ...అర్జీదారులు
-ఎదురి-
ఎ.పి స్టేట్ రెప్రజెంటెడ్ బై జిల్లా కలెక్టర్,
కర్నూలు వగైరా. ...రెస్పాండెంట్లు
3వ రెస్పాండెంటుకు (ఆర్-9) ఆర్డర్ 22 రూలు 4 మరియు సెక్షన్ 151 సి.పి.సి ప్రకారం నోటీసులు
(3).జి.వనజ భర్త బి.వెంకటేశప్ప,
ఇంటి.నెం.5/1830, లక్ష్మీపేట,
ఎమ్మిగనూరు (మం), కర్నూలు జిల్లా.
పైనెంబరు దావాలో 4వ ప్రతివాది అయిన జి.విజయభాస్కర్ చనిపోయినందున అతనికి వారసులుగా చేర్చమని అర్జీదాఖలు చేసినారు. ఇందులో 3వ రెస్పాండెంటు (ఆర్-9) అయిన నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 4-7-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూల ముగా తెలియజేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 4-7-2023
టి.దివాకర్,
అర్జీదారు పరం న్యాయవాది,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు డోన్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.241/2022 ఇన్ ఓ.యస్.నెం.108/2022
ఆవుల.శివమ్మ వగైరా. ...అర్జీదారులు
-ఎదురి-
ఎ.పి స్టేట్ రెప్రజెంటెడ్ బై జిల్లా కలెక్టర్,
కర్నూలు వగైరా. ...రెస్పాండెంట్లు
3వ రెస్పాండెంటుకు (ఆర్-9) సెక్షన్ 5 లిమిటేషన్ యాక్ట్ ప్రకారం నోటీసులు
(3).జి.వనజ భర్త బి.వెంకటేశప్ప,
ఇంటి.నెం.5/1830,లక్ష్మీపేట,
ఎమ్మిగనూరు (మం), కర్నూలు జిల్లా.
పైనెంబరు దావాలో 4వ ప్రతివాది అయిన జి.విజయభాస్కర్ చనిపోయినందున అతనికి వారసులుగా చేర్చమని అర్జీని, మరియు అబైట్‌మెంటు 29-03-2022 వ తేది జరిగిన అబైట్‌మెంటు ఆలస్యమును మన్నించమని, సదరు అర్జీలు 133 రోజులు ఆలస్యముగా దాఖలు చేసినందుకు సదరు ఆలస్యమును మన్నించమని కోరుతూ అర్జీదారులు అర్జీదాఖలు చేసినారు. ఇందులో 3వ రెస్పాండెంటు (ఆర్-9) అయిన నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 4-7-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 4-7-2023
టి.దివాకర్,
అర్జీదారు పరం న్యాయవాది,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు డోన్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.242/2022 ఇన్ ఓ.యస్.నెం.108/2022
ఆవుల.శివమ్మ వగైరా. ...అర్జీదారులు
-ఎదురి-
ఎ.పి స్టేట్ రెప్రజెంటెడ్ బై జిల్లా కలెక్టర్,
కర్నూలు వగైరా. ...రెస్పాండెంట్లు
3వ రెస్పాండెంటుకు (ఆర్-9) ఆర్డర్ 22 రూలు 9 మరియు సెక్షన్ 151 సి.పి.సి ప్రకారం నోటీసులు
(3).జి.వనజ భర్త బి.వెంకటేశప్ప,
ఇంటి.నెం.5/1830,లక్ష్మీపేట,
ఎమ్మిగనూరు (మం), కర్నూలు జిల్లా.
పైనెంబరు దావాలో 4వ ప్రతివాది అయిన జి.విజయభాస్కర్ చనిపోయినందున అతనికి వారసులుగా చేర్చమని అర్జీదాఖలు చేసినారు. సదరు అర్జీ అబైట్ అయినందున సదరు అబైట్‌మెంటు ఆలస్యమును సెటసైడ్ చేయమని దాఖలు చేసినారు. ఇందులో 3వ రెస్పాండెంటు (ఆర్-9) అయిన నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 4-7-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూల ముగా తెలియజేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 4-7-2023
యస్.చాంద్‌బాష
టి.దివాకర్,
అర్జీదారు పరం న్యాయవాదులు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు డోన్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.301/2022 ఇన్ ఓ.యస్.నెం.97/2022
ఆవుల మల్లికార్జున. ...అర్జీదారు
-ఎదురి-
జి.విజయభాస్కర్ పోతి వారసులు
జి.యుగంధర్ వగైరా. ...రెస్పాండెంట్లు
3వ రెస్పాండెంటుకు (ఆర్-8) ఆర్డర్ 22 రూలు 4 మరియు సెక్షన్ 151 సి.పి.సి ప్రకారం నోటీసులు
(3).జి.వనజ భర్త బి.వెంకటేశప్ప,
ఇంటి.నెం.5/1830, లక్ష్మీపేట,
ఎమ్మిగనూరు (మం), కర్నూలు జిల్లా.
పైనెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన జి.విజయభాస్కర్ చనిపోయినందున అతనికి వారసులుగా చేర్చమని అర్జీదాఖలు చేసినారు. ఇందులో 3వ రెస్పాండెంటు (ఆర్-8) అయిన నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 4-7-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూల ముగా తెలియజేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 4-7-2023
టి.దివాకర్,
అర్జీదారు పరం న్యాయవాది, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు డోన్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.299/2022 ఇన్ ఓ.యస్.నెం.97/2022
ఆవుల మల్లికార్జున.
...అర్జీదారు
-ఎదురి-
జి.విజయభాస్కర్ పోతి వారసులు
జి.యుగంధర్ వగైరా. ...రెస్పాండెంట్లు
3వ రెస్పాండెంటుకు (ఆర్-8) సెక్షన్ 5 లిమిటేషన్ యాక్ట్ ప్రకారం నోటీసులు
(3).జి.వనజ భర్త బి.వెంకటేశప్ప,
ఇంటి.నెం.5/1830, లక్ష్మీపేట,
ఎమ్మిగనూరు (మం), కర్నూలు జిల్లా.
పైనెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన జి.విజయభాస్కర్ చనిపోయినందున అతనికి వారసులుగా చేర్చమని మరియు సదరు వారసుల అర్జీని అబైట్‌మెంటు అయినందున సదరు రెండు అర్జీలు 192 ఆలస్యముగా దాఖలు చేసినందుకు సదరు ఆలస్యమును మన్నించమని కోరుతూ అర్జీదారు అర్జీదాఖలు చేసినారు. ఇందులో 3వ రెస్పాండెంటు (ఆర్-8) అయిన నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 4-7-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూల ముగా తెలియజేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 4-7-2023
టి.దివాకర్,
అర్జీదారు పరం న్యాయవాది, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు డోన్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.300/2022 ఇన్ ఓ.యస్.నెం.97/2022
ఆవుల మల్లికార్జున. ...అర్జీదారు
-ఎదురి-
జి.విజయభాస్కర్ పోతి వారసులు
జి.యుగంధర్ వగైరా. ...రెస్పాండెంట్లు
3వ రెస్పాండెంటుకు (ఆర్-8) ఆర్డర్ 22 రూలు 9 మరియు సెక్షన్ 151 సి.పి.సి ప్రకారం నోటీసులు
(3).జి.వనజ భర్త బి.వెంకటేశప్ప,
ఇంటి.నెం.5/1830, లక్ష్మీపేట,
ఎమ్మిగనూరు (మం), కర్నూలు జిల్లా.
పైనెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన జి.విజయభాస్కర్ చనిపోయినందున అతనికి వారసులుగా చేర్చమని అర్జీదాఖలు చేస్తూ సదరు అర్జీని 29-03-2022 వ తేది జరిగిన అబైట్‌మెంటు అయినందున సదరు ఆలస్యమును మన్నించమని కోరుతూ అర్జీదారులు అర్జీదాఖలు చేసినారు. ఇందులో 3వ రెస్పాండెంటు (ఆర్-8) అయిన నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 4-7-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు అర్జీని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
తేది : 4-7-2023
టి.దివాకర్,
అర్జీదారు పరం న్యాయవాది, కర్నూలు.

IN THE COURT DEPUTY COMMISSIONER, BALLARI
No.RP/54/2022

BETWEEN:
Smt. Honnur Bee W/o Late. Honnur Sab Since dead by her LR's Allabhakshi and others ...Petitioner
V/s
The Assistant Commissioner, Ballari & others ...Respondents

NOTICE/SUMMONS TO RESPONDENTS NO.4(a) UNDER ORDER 5 RULE 20 OF CPC 1908 BY WAY PAPER PUBLIFICATION

Respondent No.4(a): Sri. B. Umakanth Reddy S/o Late. Govind Reddy, aged about 52 years, Occupation: Police Department, R/o Ganesh Nagar, Kurnool District, Andhra Pradesh is hereby directed to take notice that: Where as the Appellant here in, has filed an appeal against the order passed by the Assistant Commissioner, Ballari in No/RA/ 105/ 2015 dt: 25/03/2022 pertaining to Sy.No. 244 measuring 3.00 Acres of Karekal Village in Ballari Taluk. Whereas, the notices sent through registered post acknowledgement due to the Respondent No. 4(a) has been returned as addressees not traceable.

THEREFORE, RESPONDENT NO. 4(a) ABOVE IS HEREBY INFORMED THAT, YOU WERE REQUIRED TO APPEAR BEFORE THIS COURT IN PERSON OR THROUGH A PLEADER WHO SHALL BE INSTRUCTED AND LIABLE TO ANSWER ALL MATERIAL QUESTIONS ON 05/07/2023 AT 03:00 PM IN THE COURT DEPUTY COMMISSIONER, BALLARI.

TAKE NOTICE THAT IN DEFAULT OF YOUR APPEARANCE ON THE DAY ABOVE MENTIONED, APPEAL WILL BE HEARD AND DETERMINED IN YOUR ABSENCE.

GIVEN UNDER MY HAND AND SEAL OF THIS COURT ON THIS 21ST DAY OF JUNE 2023

DEPUTY COMMISSIONER
BALLARI

అనుమతి లేని క్రిమిసంహారక మందులు విక్రయిస్తే
లైసెన్సులు రద్దు చేస్తాం : డిఎఒ

ప్రజాశక్తి-ఆలూరు

అనుమతుల్లేని క్రిమిసంహారక మందులు విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేస్తామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ హాలులో ఎడిఎ సునీత అధ్యక్షతన అగ్రి ఇన్‌పుట్స్‌పై డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. లైసెన్సులు పొందిన పురుగు మందులు, ఎరువులు, విత్తనాలను దుకాణాల్లో రైతులకు ఎంఆర్‌పి ధరలకే ఇవ్వాలన్నారు. హోల్‌సేల్ దుకాణాల్లో రిటైల్ అమ్మకాలు చేయకూడదన్నారు. నెలవారీ నివేదికలు, స్టాక్ రికార్డులు సక్రమంగా ఉండాలన్నారు. నకిలీ పత్తి విత్తనాలు విక్రయించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిఆర్‌సి ఎడిఎ వెంకటేశ్వర్లు, ఎఒలు వెంకటేశ్వర గౌడ్, శివశంకర్, నరేంద్ర కుమార్, జయలక్ష్మి, ఆనంద్, దేవ భూషణ్ పాల్గొన్నారు.

చదువే భవిష్యత్తును మారుస్తుంది : సిఐ

ప్రజాశక్తి - నందవరం

బాగా చదివితే.. చదువే భవిష్యత్తును మారుస్తుందని ఎమ్మిగనూరు రూరల్ సిఐ కె.మోహన్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. 2022-23వ సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో మొదటి 3 స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మంగళవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలో బహుమతులను అందజేశారు. మొదటగా నాగలదిన్నె జడ్‌పిహెచ్ స్కూల్ విద్యార్థి జె.శేఖర్‌కు మొదటి బహుమతి, నందవరం జడ్‌పిహెచ్ స్కూల్ విద్యార్థి మణికంతకు రెండో బహుమతి, ముగతి మోడల్ స్కూల్ విద్యార్థి ఎం.గోవిందుకు మూడో బహుమతి కింద నగదు, షీల్డ్, మెడల్‌ను అందజేశారు. ఎస్ఐ పి.తిమ్మయ్య, ప్రధానోపాధ్యాయులు శివరాం, ఉపాధ్యాయులు శాంతమూర్తి, ప్రసాద్, జె.ఎల్లప్ప, బసవరాజు, సూర్యనారాయణ శెట్టి, సూర్యనారాయణ, మేరీ హనీఫ్, లక్ష్మీ కళ, ప్రమీల, మహాలక్ష్మి, విజయలక్ష్మి, ఈరన్న, మద్దయ్య పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న సిఐ మోహన్‌రెడ్డి

నాయకుల ఆధిపత్య పోరు

- నలుగుతున్న కంభదహాల్
- తాగునీరు సమస్య తీవ్రం
- రాజకీయం వద్దంటున్న ప్రజలు

ప్రజాశక్తి - మంత్రాలయం

నాయకుల ఆధిపత్య పోరులో ఓ గ్రామం చిక్కుకుంది. తాగు నీటి సమస్యతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో భాగంగా నాయకులు, అధికారులు, వాలంటీర్లు, గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి సమస్యలను పరిష్కరించాలని, సమస్య పరిష్కారంలో రాజకీయం, కులమతాలకు, అవినీతికి తావు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశించారు. ఇక్కడ మాత్రం ఆచరణలో కనిపించడం లేదు...

నియోజకవర్గంలోని పెద్దకడబూరు మండలం కంభదహాల్ గ్రామస్తులు తాగునీటి సమస్యతో రాజకీయ నాయకుల మధ్య నలుగుతున్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన నాయకులు, అధికారులు సమస్యగా మారుతున్నారని అక్కడి ప్రజలు వాపోతున్నారు. రాజకీయ ఆధిపత్యం కోసం తాగునీటి సరఫరాను అడ్డుకొని ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా గ్రామంలో తాగునీటి సమస్య ఉందని, ఈ విషయం ప్రతి నాయకునికీ తెలుసని, ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. సమస్యను ఎవరూ పట్టించుకోకపోవడంతో గ్రామస్తులే స్వచ్ఛందంగా సొంత ఖర్చులతో పంచాయతీ పరిధిలోని బోరుకు మోటారు సౌకర్యం ఏర్పాటు చేసుకున్నారు. ఇక తాగునీటి సమస్య తీరిందిలే అనుకున్న సమయానికి గ్రామ కార్యదర్శి, పోలీసు అధికారులు వచ్చిన ఏర్పాటు చేసిన బోరుకు గల విద్యుత్ మోటారును తొలగించి, పంచాయతీ అనుమతి లేకుండా అక్రమంగా ఏర్పాటు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయంపై అటు టిడిపి నాయకులు, ఇటు వైసిపి నాయకులు రాజకీయాలు చేస్తున్నారని, ఆధిపత్య పోరు వల్ల తాగునీరు లేక అవస్థలు పడుతున్నామని ప్రజలు విలపిస్తున్నారు. ఇరు పార్టీల నాయకులు మంచి చేసేందుకు పోటీ పడాలి కానీ ప్రజలు స్వచ్ఛందంగా సమస్య పరిష్కరించుకుంటే అడ్డుపడడం దేనికని ప్రశ్నిస్తున్నారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సోషల్ మీడియా వేదికగా యువకులు కోరుతున్నారు.



సరఫరా అవుతున్న నీరు

'రైతుల సమస్యలు పరిష్కరించాలి'

ఆదోనిరూరల్ : రైతుల సమస్యలను పరిష్కరించాలని రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈనెల 30న విజయవాడలో జరిగే రైతుల మహాధర్నాను జయప్రదం చేయాలని కోరారు. మంగళవారం మండలంలోని విరుపాపురం, గోనబావి, సాదాపురం, దిబ్బనకల్, సలకలకొండ, అలసందగుత్తి, బసరకోడు, నెట్టేకల్, సాంబగల్, బైచిగేరి, ఆరేకల్ తదితర గ్రామాల్లో రెండోరోజూ ఆటో జాతా నిర్వహించారు. మండల కార్యదర్శి అయ్యప్ప, మండల అధ్యక్షులు శేఖర్, మండల కమిటీ సభ్యులు తిక్కన్న నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గతేడాది కల్తీ పత్తి విత్తనాల వల్ల, అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని కోరారు. రైతు సంఘం మండల కమిటీ సభ్యులు తిక్కన్న, హనుమంతు రెడ్డి, రమేష్, సిఐటియు పట్టణ కార్యదర్శి పి.ఎస్.గోపాల్, రజక సంఘం జిల్లా నాయకులు ముక్కన్న పాల్గొన్నారు.



ఆటో జాతాలో మాట్లాడుతున్న నాయకులు

ఖైదీలకు టిబి, హెచ్ఐవిపై అవగాహన సదస్సు

ఆదోని : పట్టణంలోని సబ్ జైలులో మంగళవారం జైలర్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఖైదీలకు టిబి, హెచ్ఐవిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌పిహెచ్ఎస్ బాబు రాజు, పిపిఎం సుధాకర్, ఐసిటిసి కౌన్సిలర్ శివజ్యోతి మాట్లాడారు. చీఫ్ హెచ్ వార్డర్ కృష్ణమూర్తి, హెడ్ వార్డర్ ఆదినారాయణ రెడ్డి, స్పెషల్ సబ్ జైలు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో వైసిపి చెలగాటం

- మాలపల్లి, కంబాలదిన్నె, జాలవాడి విద్యార్థుల కోసం బడి బస్సు నడపాలి
- భారీ ఎత్తున విద్యార్థుల ధర్నా

ప్రజాశక్తి - పెద్దకడబూరు

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని, బడిపిల్లల కోసం ప్రత్యేక ఆర్‌టిసి బస్సులు నడపాలని ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షులు సల్మాన్ రాజు డిమాండ్ చేశారు. మండలంలోని కంబాలదిన్నె దగ్గర మాలపల్లి, కంబాదిన్నె, జాలవాడి గ్రామాల విద్యార్థులకు ప్రత్యేకంగా బడి బస్సును నడపాలని విద్యార్థులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సల్మాన్ రాజు మాట్లాడారు. కోసిగి నుంచి వచ్చే బస్సులో దొడ్డి బెళగల్, లక్ష్మారి, సుంకేశ్వరి, చౌటపల్లి, మాలపల్లి గ్రామాల విద్యార్థులు ఉండడం వల్ల కంబాలదిన్నె, జాలవాడి గ్రామాల విద్యార్థులకు బస్సు సరిపోవడం లేదని తెలిపారు. విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, ప్రత్యేక బడి బస్సు నడపాలని కోరారు. దాదాపు 2 గంటలు ధర్నా చేపట్టడంతో ట్రాఫిక్ స్తంభించింది. వాహనాలు నిలిచిపోవడంతో పెద్దకడబూరు ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఎమ్మిగనూరు ఆర్‌టిసి మేనేజర్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించి, ట్రాఫిక్‌ను మళ్లించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మిగనూరు ఆర్‌టిసి డిపోకు వెళ్లి మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. రేపటి నుంచి మాలపల్లికి బడి బస్సు నడుపుతామని డిపో మేనేజర్ హామీఇచ్చారు. విద్యార్థులు వీరేష్, రమేష్, హరి కృష్ణ, రామకృష్ణ, భీమేష్, నాగప్ప, శీను, ఈరేష్, బాషా పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి

బుధవారం 28 జూన్ 2023 5 నంద్యాల





మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

తగ్గిన నేరాలు

- పోలీసుల లెక్కల్లో దేనిలోనూ కనిపించని పెరుగుదల - వివరాలు వెల్లడించిన డిజిపి

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

నంద్యాల జిల్లా వ్యాప్తంగా గత మూడేళ్లలో జనవరి నుంచి వరకూ పోల్చుకుంటే ఈ ఏడాది నేరాలు తగ్గాయి. పోలీసుల లెక్కల ప్రకారం ఏ ఒక్క గణాంకాల్లోనూ పెరుగుదల కనిపించలేదు. నేర సమీక్షా సమావేశం సందర్భంగా డిజిపి కెవి.రాజేంద్రనాథ్‌రెడ్డి జిల్లాలో చోటుచేసుకున్న నేరాల వివరాలను మీడియాకు విడుదల చేశారు. 2020 జనవరి నుండి మే వరకూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 5,896 కేసులు నమోదు కాగా 2021లో 4,224 కేసులు, 2022లో 3,084 కేసులు నమోదు కాగా ఈ ఏడాది కేవలం 1,942 కేసులు నమోదైనట్లు పోలీస్ అధికారుల లెక్కలు చెబుతున్నాయి. 2020లో హత్యలు 13 చోటు చేసుకోగా 2021లో 28 హత్యలు, 2022లో 19 హత్యలు జరిగాయి. ఈ ఏడాదిలో ఆ సంఖ్య 16కు తగ్గింది. వరకట్నం కోసం 2020లో 2 హత్యలు, 2021లో 1 హత్య, 2022లో 2 హత్యలు జరగ్గా ఈ ఏడాది ఆ సంఖ్య 2కు పరిమితం అయింది. హత్యాయత్నాలకు సంబంధించి 2020లో 33 కేసులు, 2021లో 33 కేసులు, 2022లో 45 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది ఆ సంఖ్య 18కి తగ్గింది. సాధారణ దొంగతనాలకు సంబంధించి 2020లో 46 కేసులు, 2021లో 54 కేసులు, 2022లో 131 కేసులు నమోదుకాగా ఈ ఏడాది ఆ సంఖ్య 100కు పరిమితం అయింది. రాత్రిపూట ఇళ్లను దోచుకోవడానికి సంబంధించి 2020లో 20 కేసులు, 2021లో 28 కేసులు, 2022లో 32 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది ఆ సంఖ్య 30కు తగ్గింది. అత్యాచార కేసులకు సంబంధించి 2020లో 2 కేసులు, 2021లో 2 కేసులు, 2022లో 6 కేసులు నమోదుకాగా ఈ ఏడాది ఒక్క కేసు కూడా నమోదు కానట్లు లెక్కల్లో పేర్కొన్నారు. మహిళలపై ఇతర నేరాలకు సంబంధించి 2020లో 83 కేసులు, 2021లో 109 కేసులు, 2022లో 157 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది ఆ సంఖ్య 109కి తగ్గింది. పోక్సో కేసుల్లో 3, 4, 5, 6 సెక్షన్లు సంబంధించి 2020లో 4 కేసులు, 2021లో 9 కేసులు, 2022లో 19 కేసులు నమోదుకాగా ఈ ఏడాది కేవలం ఒకే కేసు మాత్రమే నమోదైంది. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సంబంధించి 2020లో 31 కేసులు, 2021లో 42 కేసులు, 2022లో 41 కేసులు నమోదుకాగా ఈ ఏడాది 31 కేసులు నమోదయ్యాయి. కిడ్నాప్‌కు సంబంధించి 2020లో 2 కేసులు, 2021లో 9 కేసులు, 2022లో 20 కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది ఆ సంఖ్య 6కు తగ్గింది.

మరికొన్ని నేరాలు ఇలా...

నేరం	2020	2021	2022	2023
చీటింగ్	73	85	242	148
సైబర్ నేరాలు	29	13	16	14
రోడ్డు ప్రమాదాలు	92	112	137	126
లిక్కర్ కేసులు	665	363	831	212

జిల్లాలో మొత్తం కేసులు

2020	5,896
2021	4,224
2022	3,084
2023	1,942

3 నెలల్లో ట్రయల్స్ పూర్తి

- 66 శాతం కేసుల్లో శిక్షలు : డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

అన్ని కేసుల్లో మూడు నెలల్లోపు ట్రయల్స్ పూర్తి అవుతున్నాయని, 66 శాతం కేసుల్లో శిక్షలు పడుతున్నాయని డిజిపి కెవి.రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. కర్నూలు జిల్లా పోలీస్ కార్యాలయంలో కర్నూలు, నంద్యాల జిల్లాల నేర సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిజిపి మాట్లాడుతూ కర్నూలు, నంద్యాల జిల్లాల్లో నేరాలపై సమీక్ష చేశామని, నేరాల గణాంకాలు తగ్గాయని చెప్పారు. హత్యలు, హత్యాయత్నాలు, దొంగతనాలు తగ్గాయన్నారు. కర్నూలు జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై నేరాలు అదే విధంగా ఉన్నాయని, నంద్యాల జిల్లాలో తగ్గుముఖం పట్టాయని తెలిపారు. దిశ యాప్ విశేషంగా వాడటం, కేసులను సీరియస్‌గా తీసుకోవడంతో మహిళలపై నేరాలు తగ్గుముఖం పట్టాయన్నారు. గ్రామ, వార్డు మహిళా పోలీసుల సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని అనుకున్నామన్నారు. మహిళా పోలీసుల వల్ల గుర్తు తెలియని మృతదేహాలను గుర్తించగలుగుతున్నామని, మిస్సింగ్ కేసులను ఛేదిస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలపై నేరాలు ఎక్కడా పెరగలేదని, తమ దగ్గర రికార్డ్ ఉందని విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు డిజిపి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయనడం సరికాదని, తమ దగ్గర లెక్కలు ఉన్నాయని చెప్పారు. ప్రతి సంవత్సరం సంఖ్య తగ్గుతూ ఉందన్నారు. ఆరోపణలు చేసే వారికి ఆధారాలతో సహా సమాధానం ఇస్తామన్నారు. అనంతరం పలు కార్యక్రమాలను విజయవంతం చేసిన మహిళా పోలీసులకు ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులను అందజేశారు. సమావేశంలో కర్నూలు రేంజ్ డిఐజి సెంథిల్ కుమార్, కర్నూలు ఎస్‌పి కృష్ణకాంత్, నంద్యాల ఎస్‌పి రఘువీర్‌రెడ్డి, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



మహిళా పోలీసులకు ప్రశంసాపత్రం అందజేస్తున్న డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి

సమగ్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

- పనులను నాణ్యతతో పూర్తి చేయండి : రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లా సమగ్రాభివృద్ధిలో ప్రజా ప్రతినిధులు, అధికారులు భాగస్వామ్యం కావాలని రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌కు విచ్చేసిన మంత్రికి జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్, జెసి నిశాంతి.టి, ఇతర ప్రజాప్రతినిధులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పలు అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, నంద్యాల, పాణ్యం, నందికొట్కూరు, బనగానపల్లె ఎమ్మెల్యేలు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, తోగూర్ ఆర్థర్, కాటసాని రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని నియోజకవర్గాల్లో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి జిల్లా సమగ్రాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన, ఉపాధి, విద్యుత్, పంచాయితీ రాజ్, గృహ నిర్మాణాలు, అలాగే మున్సిపల్ పరిధిలో పట్టణ అభివృద్ధి, సుందరీకరణ, పార్కులు, క్రీడా మైదానం ఏర్పాటు తదితర అభివృద్ధి పనులకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందన్నారు. ఆయా శాఖల అధికారులందరూ బాధ్యతాయుతంగా పనిచేసి నిర్ణీత కాల పరిమితిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరైన పనులన్నింటినిపూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందించడంతో పాటు వైయస్సార్ యంత్ర పరికరాలను రైతులకు సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జగనన్న సురక్ష కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వం నిర్దేశించిన 11 రకాల ధ్రువీకరణ సర్టిఫికెట్ల జారీలో ఆలస్యం లేకుండా, లంచాలకు తావు లేకుండా ప్రజలకు అందజేయాలని సూచించారు. ప్రాధాన్యతాభవన నిర్మాణాల పనులను త్వరగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అడిషనల్ డిఎంహెచ్‌ఒగా ఎం.శారద బాయి బాధ్యతలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లా అదనపు వైద్యాధికారిగా, జిల్లా లెప్రసీ ఎయిడ్స్, టిబి నివారణ అధికారిగా డాక్టర్ ఎం.శారదా బాయి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న బాలాజీ అనకాపల్లి డిఎంహెచ్ఒ ఆఫీస్‌కు బదిలీ అయ్యారు. అక్కడ పని చేస్తున్న ఎం. శారదాబాయి మ్యూచువల్ అండర్ స్టాండింగ్‌తో ఇక్కడికి బదిలీపై వచ్చారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈనెల 26 నుండి జులై 16 వరకు జిల్లాలో కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమాన్ని చేపట్టారని, 94 మందిని గుర్తించి వైద్యం అందిస్తున్నామని చెప్పారు. కుష్ఠి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు.



అడిషనల్ డిఎంహెచ్ఒ ఎం.శారదా బాయి

గిరిజన పాఠశాల మూత

- ఉన్న ఉపాధ్యాయుడూ బదిలీ - చెంచు విద్యార్థులకు అందని విద్య - తల్లిదండ్రులతో కలిసి అడవి బాట

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆత్మకూరు మండలం ఇందిరేశ్వరం చెంచుగూడెంలోని గిరిజన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మూత పడింది. ఉన్న ఒక్క ఉపాధ్యాయుడు బదిలీపై వెళ్లిపోయారు. దీంతో ప్రాథమిక పాఠశాల నిర్వహణ శూన్యంగా మారింది. చెంచు గూడెం విద్యార్థులకు విద్య బోధించే వారు కరువయ్యారు. ఉపాధ్యాయులు లేకపోవడం, పాఠశాలను తెరిచే వారు లేక మూతపడడంతో విద్యార్థులు మంగళవారం పాఠశాలకు వచ్చిన బయటే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. విషయం తెలిసిన గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జవహర్ నాయక్ ఇందిరేశ్వరం చెంచుగూడెం చేరుకుని పాఠశాలను పరిశీలించారు. ఉపాధ్యాయులను నియమించి, మూత పడిన పాఠశాలను తెరవాలని ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాల మూత పడడంతో విద్యార్థులు తల్లిదండ్రుల వెంట అడవిబాట పడుతున్నారని చెప్పారు. చెంచు గిరిజన విద్యార్థులు విద్యకు దూరమౌతున్నారని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న జగనన్న విద్యాకానుక, మధ్యాహ్న భోజనం గిరిజన విద్యార్థులకు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చెంచు గిరిజనుల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నా ఫలాలు మాత్రం వారికి సక్రమంగా అందడం లేదన్నారు. తరతరాలుగా చెంచు గిరిజనులకు వెంటాడుతున్న నిరక్షరాస్యత, తమ అవసరాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లలేని అమాయక పరిస్థితి, ప్రభుత్వ అధికారుల బాధ్యతారాహిత్యం, పర్యవేక్షణా లోపం రకరకాల కారణాల వల్ల విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని చెప్పారు. గిరిజన విద్యార్థుల గురించి ఐటిడిఎ అధికారులు, జిల్లా ట్రైబల్ అధికారులు, స్థానిక విద్యాశాఖ అధికారి పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఇందిరేశ్వరం చెంచుగూడెం పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించి గిరిజన విద్యార్థులకు విద్యను అందించాలని, జగనన్న విద్యా కానుకను, మధ్యాహ్న భోజనం అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు.



పాఠశాల వద్ద ఉన్న విద్యార్థులు

మహాధర్నాకు వేలాదిగా తరలిరండి

- ఎపి రైతు సంఘం నేతలు

- జీపు జాతా ద్వారా విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహిస్తున్న మహాధర్నాలో జిల్లా రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం నేతలు కోరారు. మహాధర్నా విజయవంతం కోరుతూ మంగళవారం ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో గోస్పాడు మండలంలోని గోస్పాడు, జూలపల్లి, పసులపాడు, చింతకుంట, శ్రీనివాసపురం, యాలూరు గ్రామాల్లో నాయకులు జీపు జాతా నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ, వాల్ పోస్టర్లు, చైతన్య గేయాల ఆలాపనతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు టి.రామచంద్రుడు, సురేష్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మార్కులు మాట్లాడారు. నంద్యాల జిల్లాలోని రైతాంగం సమస్యలను సిఎం దృష్టికి తీసుకువెళ్లేందుకు ఈ నెల 30న విజయవాడ ధర్నా చౌక్‌లో రైతుల మహాధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా సాగునీరు, విత్తనాలు, ఎరువులు, పంట రుణాలు, మద్దతు ధరలు, బీమా సౌకర్యం, అకాల వర్షాల వల్ల పంట నష్టం పరిహారం, తదితర సమస్యలను సిఎంకు విన్నవిస్తా మన్నారు. ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా అన్ని రకాల నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఇవ్వాలన్నారు. బ్యాంకుల ద్వారా రైతులందరికీ పంట రుణాలు ఇవ్వాలని, సున్నా వడ్డీ పావలా వడ్డీ రుణ పరిమితులను మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం ఏప్రిల్, మేలో గాలి వర్షాల వల్ల నష్టపోయిన మామిడి, బొప్పాయి, అరటి పండ్ల తోటల రైతులను ఆదుకోవాలని, నాసిరకం నిర్మాణం వల్ల కంగిపోయిన గోరుకల్లు రిజర్వాయర్ ఆనకట్ట మరమ్మతు పనులను, అలుగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులను వెంటనే చేపట్టాలన్నారు. ఎస్సార్ బీసీ, తెలుగు గంగ, కేసీ కెనాల్ కాలువల కింద అసంపూర్తిగా ఉన్న పంట కాలువలను పూర్తి చేసి ఆయకట్టు చివరి భూములకు నీళ్లు అందించాలని కోరారు. పాణ్యం, గడివేముల, అవుకు, కొలిమిగుండ్ల మండలాల్లో సోలార్ పరిశ్రమల వల్ల, 167 కె జాతీయ రహదారి నిర్మాణం వల్ల జిల్లాలోని వివిధ మండలాల్లో భూములు కోల్పోతున్న రైతాంగానికి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ జరిగే మహాధర్నాలో జిల్లాలోని రైతులందరూ రాజకీయాలకతీతంగా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం గోస్పాడు మండల కార్యదర్శి జి. శ్రీనివాసరెడ్డి, నాయకులు పాల్గొన్నారు. **రుద్రవరం :** విజయవాడలో నిర్వహిస్తున్న మహాధర్నాల్లో జిల్లా రైతాంగం పాల్గొనాలని కోరుతూ జీపుజాతా కార్యక్రమాన్ని మండలంలోని కొండమాయ పల్లి, చిన్న కంబలూరు, అప్పనపల్లి, పెద్ద కంబలూరు, ఎల్లావత్తుల, శ్రీరంగాపురం, కోటకొండ, కే కొత్తూరు గ్రామాల్లో రైతు సంఘం నాయకులు నిర్వహించారు. జీపు జాతా ద్వారా కరపత్రాలు పంచుతూ, వాల్ పోస్టర్లు, పాటల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు టి ,రామచంద్రుడు, సురేష్, గోస్పాడు మండల కార్యదర్శి, శ్రీనివాసరెడ్డి, రుద్రవరం మండల నాయకులు నారాయణ, సుదర్శన్, హనుమంతు, నాగేస్ మాట్లాడారు. నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు



బదిలీ అయిన హెచ్‌ఎం, ఉపాధ్యాయులను సన్మానిస్తున్న వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి

ఉద్యోగికి బదిలీ సర్వసాధారణం

ప్రజాశక్తి - బనగానపల్లె

ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సర్వసాధారణమని వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పలుకూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీ అయిన హెచ్‌ఎం మల్లికార్జున నాయక్, ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, నాగరాజు, హుస్సేనయ్య, హనుమంతు, పెద్దన్న, శేఖర్‌లను ప్రస్తుత హెచ్‌ఎం గౌరీ శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత హెచ్‌ఎం మల్లికార్జున నాయక్‌కే దక్కుతుందని, ఆయన సేవలు మరువలేమన్నారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ శివ రాముడు, రైస్ మిల్లు చౌడం శ్రీనివాసులు యాదవ్, బ్రహ్మానంద చారి, రాం పుల్లయ్య, గగ్గెర వెంకట రమణ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పట్ల నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి - రుద్రవరం : గ్రామాలలో పారిశుధ్య పనుల పట్ల నిర్లక్ష్యం తగదని నంద్యాల డిఎల్‌పిఒ రాంబాబు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయా సచివాలయాల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందువల్ల ముందస్తుగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. రక్షిత మంచింటి సరఫరా చేసే ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయించి శుభ్రం చేయించాలన్నారు. వీధి దీపాలు సమస్య లేకుండా చూడాలన్నారు. సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. ఇంటి పన్నులు, బకాయిలు వసూళ్లు త్వరగా పూర్తి చేయాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వచ్చే సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో మధుసూదనరెడ్డి, ఏవో వరలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ షద్రక్ బాబు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎల్‌పిఒ రాంబాబు

పేదలకు రక్షగా జగనన్న సురక్ష : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పేద ప్రజలకు రక్షగా జగనన్న సురక్ష నిలుస్తుందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాషాతో కలిసి ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాల లబ్ధి పొందాలని లక్ష్యంగా, ప్రతి ఇంటిలో ప్రభుత్వ సేవలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలన్న చిత్తశుద్ధితో వైసిపి ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలకు అవసరమైన కీలక 11 ధృవపత్రాలను అందించే కార్యక్రమానికి నాంది పలికారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జూలై 1 నుండి 30 రోజుల పాటు గ్రామ, వార్డు సచివాలయా పరిధిలో ప్రత్యేక క్యాంపుల్లో తహసీల్దార్, ఈఓపీఆర్డీ ఒక టీంగా, ఎంపిడిఒ, డిప్యూటీ తహసీల్దార్ ఒక టీంగా ఏర్పడి అక్కడికక్కడే పథకాల సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ఎటువంటి సర్వీస్ ఫీజులు లేకుండా జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, వివాహ ధృవీకరణ పత్రాలు, మ్యుటేషన్, ఆధార్‌కు ఫోన్ నెంబర్ అనుసంధానం, పంటసాగు కార్డు, కొత్త రేషన్ కార్డు, రేషన్ కార్డులో సభ్యుల విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించిన కుటుంబ వివరాల్లో మార్పులు, చేర్పులు వంటి 11 రకాల ధృవపత్రాలను అందించడంతో పాటుగా అవసరమైన సర్టిఫికెట్లను అందించనున్నారని చెప్పారు. సమావేశంలో రాష్ట్ర మార్కెఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాషావలి, దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా. శశికళరెడ్డి, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ సిద్దం శివరాం, వైసిపి కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కులమతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మంగళవారం అన్నారు. మంగళవారం కొలిమిగుండ్ల మండలం కమ్మవారిపల్లే, లక్ష్మంపల్లె, పెద్ద వెంతుర్ల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. పెద్దవెంతుర్లలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, అంగన్‌వాడీ కేంద్ర భవనాలను వారు ప్రారంభించారు. అనంతరం వారు ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటీఆ్లడుతూ నెల రోజుల పాటు జరిగే జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాల లబ్ధి పొందని లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ అల్ఫ్రెడ్, ఎంపిడిఒ ప్రసాదరెడ్డి, వైసిపి జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పెరం సత్యనారాయణ రెడ్డి, మండల కన్వీనర్ అంబటి గురివి రెడ్డి, సత్తిగారి రామిరెడ్డి, ఎర్రగుడి వెంకటేశ్వరరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రామ సుబ్బయ్య, కమ్మవారిపల్లె గ్రామ సర్పంచి కొండయ్య, శ్రీనివాసులు, కామేష్ రెడ్డి రంగయ్య, రాఘవ రెడ్డి, లక్ష్మంపల్లె నాయకులు శ్రీను, రాజు, పెద్దవెంతుర్ల సర్పంచి పద్మాంజలిదేవి, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, శంకర్రెడ్డి, కొండారెడ్డి, కార్యకర్తలు, వాలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

నేడు జల ప్రసాద వితరణ ప్లాంట్లు ప్రారంభం

ప్రజాశక్తి - మహానంది : మహానంది పుణ్యక్షేత్రంలో దివిస్ లేబరేటరీస్ హైదరాబాద్ వారి సౌజన్యంతో భక్తులకు జల ప్రసాదంగా పంపిణీ చేయుటకు నూతన హంగులతో ఏర్పాటు చేసిన మూడు అర్ఒ ప్లాంట్‌లను నేడు శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ప్రారంభం చేయనున్నట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఈవో మాట్లాడుతూ భక్తుల సౌకర్యాల కోసం ఇంకా దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు.

రహదారి సమస్యను పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పాణ్యం : మండలంలోని నెరవాడ గ్రామస్తులు ఎదుర్కొంటున్న రహదారి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం నెరవాడ గ్రామ సమీపాన జరుగుతున్న రైల్వే పనులను ఆయన పరిశీలించారు. గ్రామస్తులు ఊర్లోకి వెళ్ళడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు సద్దల సూర్య నారాయణ రెడ్డి, చందమామ బాబు, పాలం చంద్ర శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

రైతులు సొంత నిధులతో గండి పూడ్చివేత

ప్రజాశక్తి - రుద్రవరం : మండలంలోని పేరూరు చెరువుకు పడిన గండిని బి.నారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతులు తమ సొంత నిధులతో మంగళవారం పూడ్చివేత పనులు చేపట్టారు. గత ఏడాది భారీ వర్షాల కారణంగా చెరువుకు ఉధృతంగా నీరు వచ్చి చేరింది. ఈ క్రమంలో చెరువు కట్టకు గండి పడింది. దీంతో నీరంతా కాలువ ద్వారా వృధాగా పోవడంతో చెరువులో నీటి నిల్వలు తగ్గిపోయాయి. చేపలు పెంచుకుంటున్న వ్యక్తులు గండి కొట్టి నీరును వృధాగా బయటకి పంపడంతో గండి పెద్దగా ఏర్పడి నీరంతా బయటకు పోయింది. ఈ ఏడాది చెరువుకు నీరు రాకముందే తమ సొంత నిధులు కేటాయించి గండిపడిన చోట బి.నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతులు జెసిబి, ట్రాక్టర్లతో మట్టి తరలించి గండిని పూడ్చివేశారు. గండిని పూడ్చి వేయడం వల్ల నీటి నిల్వలు ఎక్కువగా ఉండి తమ పంట పొలాలకు ఎంతో ఉపయోగపడతాయని రైతులు ఈ సందర్భంగా తెలిపారు. మైనర్ ఇరిగేషన్ అధికారులు నిధులు మంజూరు చేయనప్పటికీ తమ సొంత నిధులతో గండిని పూడ్చివేశామని రైతులు తెలిపారు.

ఉరేసుకుని విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన విద్యార్థి ఆల్వకొండ బాబు (19) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు నందివర్గం ఎస్సై రామాంజనేయరెడ్డి మంగళవారం తెలిపారు. వివరాలు.. ఆల్వకొండ రాజారత్నం కుమారుడు ఆల్వకొండ బాబు ఇంటర్ పూర్తి చేసి డిగ్రీ, బీటెక్ కోర్సులు ఎందులో చేరాలని మదన పడుతుండేవాడని, నచ్చిన కోర్సులో చేరమని తల్లిదండ్రులు చెప్పేవారు. అతను అదే మనసులో పెట్టుకొని మదన పడుతూ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



మంత్రులకు స్వాగతం పలుకుతున్న ఇఒ, ప్రధాన అర్చకులు

మల్లన్నను దర్శించుకున్న రాష్ట్ర మంత్రులు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను రాష్ట్ర మంత్రులు నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు, మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మంగళవారం నాడు దర్శించుకున్నారు. ముందుగా మంత్రులు తమ అనుచరులతో ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోగా.. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి లవన్న, ప్రధాన అర్చకులు, సహాయ కార్య నిర్వాహకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు స్వామిఅమ్మవార్లను ప్రత్యేకంగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వేద పండితులు మంత్రులకు ఆశీర్వచనం పలికి శేష వస్త్రాలను, ప్రసాదాలను జ్ఞాపికను దేవస్థానం అధికారులు అందజేశారు.

30న ధర్నాను జయప్రదం చేయండి : సిపిఐ

ప్రజాశక్తి - నంద్యాల : ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ విద్యుత్ కార్యాలయం ఎదుట జరుగే ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు కోరారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడారు. నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు. బహిరంగ మార్కెట్లో అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అవినీతికి పాల్పడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాదుడుపై ప్రజలు మరో విద్యుత్ ఉద్యమానికి సమాయత్తం కావాలనిన్నారు. విద్యుత్ బాదుడును వ్యతిరేకిస్తూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 30న విద్యుత్ కార్యాలయాల వద్ద జరిగే ఆందోళనలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కే.రాధాకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు


మాట్లాడుతున్న నాయకులు

కార్మికుల వేతనాలు పెంచాలి : సిఐటియు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం దేవస్థానంలో కార్తికేయ ఏజెన్సీలో పనిచేస్తున్న హౌస్ కీపింగ్ వర్కర్స్, తోటమాలీలు, శానిటేషన్ కార్మికులకు కనీస వేతనం రూ.16 వేలు ఇవ్వాలని సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్షులు వి. యేసు రత్నం, సిఐటియు శ్రీశైలం మండల కార్యదర్శులు యం.మారెన్న, సిఐటియు నాయకులు మల్లికార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ కార్తికేయ ఏజెన్సీ ఇచ్చే అతి తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా ఉందన్నారు. ఏజెన్సీల కింద పనిచేసే కార్మికులకు ఇఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.


తుమ్మలూరు గ్రామంలో పల్లెనిద్రలో మాట్లాడుతున్న ఎస్ఐ

స్నేహపూర్వకంగా జీవించాలి : ఎస్ఐ

ప్రజాశక్తి - పాములపాడు

గ్రామాలలో చిన్నపాటి విషయాలకు ద్వేషాలు పెంచుకొని కక్షల వరకు వెళ్లకుండా స్నేహపూర్వకంగా జీవించాలని పాములపాడు ఎస్సై జి అశోక్ సూచించారు. సోమవారం తుమ్మలూరు గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాలలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. రోడ్డు ప్రమాదాలు, చట్టాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

యువత కోసం బుగ్గన : జడ్పిటిసి

ప్రజాశక్తి - ప్యాపిలి

మండలంలోని యువకులందరూ ఈనెల 29వ తేదీన లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్లో నిర్వహించే బుగ్గనతో యువత కార్యక్రమానికి తరలి రావాలని జడ్పిటీసీ బోరెడ్డి శ్రీరామ రెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి, మెట్టు వెంకటేశ్వరరెడ్డి, భువనేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ అభివృద్ధిలో డోన్ నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్‌లో రెండవ స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బోరెడ్డి రాము, రాజమురళి, చంద్రయ్య,ప్రభాకర్ రెడ్డి, నిజాముద్దీన్, వి శీను, రఘు, శీను,మస్తాన్ ఖాన్,కొండయ్య, చిన్న పుల్లా రెడ్డి, చిన్న రామాంజి పాల్గొన్నారు.


మాట్లాడుచున్న జడ్‌పిటిసి బోరెడ్డి శ్రీరామ రెడ్డి

పోరు కేక పాదయాత్రకు సంఘీభావ నిధి


పాదయాత్రకు నిధి సేకరిస్తున్న సిపిఎం నాయకులు


ఆత్మకూర్: పాదయాత్రకు నిధి సేకరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - నందికొట్కూరు

పోలవరం నిర్వాసితుల పాదయాత్రకు సంఘీభావ నిధిని నందికొ ట్కూరులో రూ.2150 విరాళాలు సేకరించి పంపుతున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు తెలియజేశారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు పి వెంకటేశ్వర్లు, కె భాస్కర్ రెడ్డి, కె ఆంజనేయులు, కె వెంకటేశ్వర్లు, కెవిపిఎస్, రంగమ్మ ,ఎస్ఎఫ్ఐ నాయకులు కుమార్, హర్షవర్ధన్ వ్యవసాయ కార్మిక సంఘం వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, శేఖర్, ఫకీర్ సాహెబ్, గోపాలకృష్ణ తదితరులు సాఫ్ట్ షాపు నిధి సేకరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆరువేల రూపా యలు వసూలు అవడం జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ప్రత్యక్షంగా పరోక్షంగా ఐదు కోట్ల ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరుగుతుందన్నారు. మోడీ అధికారంలోకి వచ్చి 9 ఏళ్ళు గడిచిన ప్రాజెక్టు నిర్వాసితులకు అతిగతి లేదన్నారు. రాష్ట్రంలో వైసిపి, తెలుగుదేశం పార్టీలు బిజెపికి భయపడి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయడం లేదన్నారు. సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు.

ఆత్మకూర్: ఆంధ్ర రాష్ట్రానికి జీవనాడిగా పిలువబడుతున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు చట్టం ప్రకారం తక్షణమే పునరావాసం పరిహారం చెల్లించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పోలవరం మహా పాదయాత్ర సంఘీభావ నిధి వసూలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి సుధాకర్, మా భాష, వీరన్నడి రామ్ నాయక్, ఏ సురేంద్ర, తుమ్మలూరు శివకుమార్, ధనుంజయ, కిరణ్, గణపతి, అంబయ్య తదితరులు పాల్గొన్నారు.


జాత ప్రారంభిస్తున్న రైతు సంఘం సీనియర్ నాయకులు రామేశ్వర్

మహాధర్నాను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - పాములపాడు

ఈనెల 30వ తేదీన విజయవాడలో జరిగే రైతు సంఘం మహా ధర్నా ను విజయవంతం చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో లింగాల గ్రామంలో ఆటో జాతాను రైతు సంఘం సీనియర్ నాయకులు రామేశ్వర రావు మంగళవారం ప్రారంభించారు. ఈ జాత మండలంలోని చెలిమిళ్ల, ఇస్కాల, ఎర్ర గూడూరు, భానుముక్కల, బాణకచెర్ల, వేంపెంట, పాముల పాడు, మద్దూరు, మిట్ట కందల, రుద్రవరం, తుమ్మలూరు వరకు కొన సాగింది. ఈ జాతాలో రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సామన్న, నాయకులు బాలయ్య, ఎస్ఆర్ రమణ, బాల యేసు, ఏసేపు, రంగస్వామి, సామన్న, జగన్నాథ రావు పాల్గొన్నారు.

రెండవ రోజు పులి దాడి

- లేగ దూడ మృతి
- భయాందోళనలో గ్రామస్తులు


పరిసర ప్రాంతాలను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - కొత్తపల్లి

నల్లమల్ల అటవీ సమీప ప్రాంతంలోని గ్రామాల్లో పెద్దపులి రెండవ రోజూ విరుచుకపడింది. ఆవుల మందపై దాడి చేసి మరో లేగదూడను చంపింది. కొత్తపల్లి మండలంలోని పాత సిద్దేశ్వరంలో సోమవారం తెల్లవారు జామున పెద్దపులి లేగదూడపై దాడి చేసి చంపింది. ఆందోళన చెందుతున్న మండల ప్రజలకు మంగళవారం తెల్లవారుజామున మండలంలోని బలపాల తిప్ప గ్రామ సమీపంలో ఆవులమందపై దాడి చేసి కోడెదూడను చంపింది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. సోమవారం రాత్రి ఆవుల మంద వద్ద కాపలాగా ఉన్న పశువుల నారాయణ అక్కడే పడుకున్నాడు. అర్ధరాత్రి ఒంటిగంట సమయానికే పెద్దపులి ఆవుల మంద వద్దకు చేరుకోగా ఆవులు పెద్దపులిని చూసి ఒక్కసారిగా అరుస్తూ బెదరడంతో అక్కడే ఉన్న పశువుల నారాయణ లేచి పెద్దపులిని గమనించి కేకలు వేస్తూ గ్రామస్తులను పిలిచాడు. కుటుంబ సభ్యులు గ్రామస్తులు, అరుపులు కేకలు వేయడంతో అప్పటికే పెద్దపులి దాడిలో లేక దూడ చనిపోయిన సంఘటన చోటుచేసుకుంది. దీంతో గ్రామస్తులు అరుపులు కేకలు విన్న పెద్దపులి వెంటనే ఆవుల మంద నుంచి సుమారు 300 మీటర్ల దూరంలో పాగ వేయడం అక్కడే పెద్దపులి సుమారు వేకుజామున 5:30 వరకు ఉన్న సంఘటనను గ్రామస్తులందరూ కల్లారా చూడడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. వెంటనే సమాచా రాన్ని ఫారెస్ట్ అధికారులకు తెలియజే శారు. దీంతో ఫారెస్ట్ అధికారులు స్థానిక ఎఫ్ఎస్ఓ నాగేశ్వరరావు తన బృందంతో కలిసి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని లోపు పెద్దపులి అక్కడి నుంచి వెళ్లిపోయి ఉందని గ్రామస్తులు చెప్పుకున్నారు. అనంతరం ఎఫ్ఆర్ఓ పట్టాభి యాంటీ పోచింగ్ స్క్వాడ్ సుభాష్ సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన లేగ దూడను పరిశీలించారు. పరిసర ప్రాంతంలో పెద్దపులి ముద్రలను గుర్తించి అక్కడే ఉన్న కెమెరా ట్రాప్‌లను పరిశీలించారు. ఏది ఏమైనప్పటికీ పెద్దపులి రుచి మరిగిందని గ్రామస్తులు జాగ్రత్తగా ఉండాలని, పెద్దపులికి వేట మార్గం సులువుగా ఉండని రాత్రి సమయంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పెద్దపులి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. గ్రామ స్తులు అధికారులకు సహకరిస్తే పెద్దపులి రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం వైద్యాధికారులు చనిపోయిన లేగ దూడ కు పోస్టుమార్టం నిర్వహించారు.

ఆయుర్వేదిక్ డాక్టర్‌గా సావిత్రి బాధ్యతలు

ప్రజాశక్తి - పాములపాడు


బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సావిత్రి, బదిలీ అయిన డాక్టర్ లావణ్య

పాములపాడు ఆయుర్వేదిక్ వైద్యాధికారిణిగా సావిత్రి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు పని చేస్తున్న డాక్టర్ లావణ్య ముత్యాలపాడుకు బదిలీ కావడంతో పెద్ద హరివానం నుండి బదిలీపై పాములపాడుకు సావిత్రి వచ్చారు. ఎన్నో కార్యక్రమాల ద్వారా మందులు పంపిణీ చేశారనిడాక్టర్ లావణ్యకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.


పనిముట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

వ్యవసాయ పనిముట్లు పంపిణీ

ప్రజాశక్తి - మిడుతూరు

మండలంలోని చెరుకుచెర్ల గ్రామంలో జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ రాజేంద్రనగర్ హైదరాబాద్, నంద్యాల జిల్లా వ్యవసాయ శాఖ తరపున, ఎస్సీ సబ్ ప్లాన్ పథకం కింద 346 ఎస్‌సి రైతులకు వ్యవసాయ ఉపకరణములు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే తొగురు ఆర్థర్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, జిల్లా అదనపు వైసీపీ కార్యదర్శి చేరుకుచెర్ల రఘు, రామయ్య, జిల్లా వ్యవసాయ అధికారి మోహనరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌సి సబ్ ప్లాన్ కింద రైతులకు వ్యవసాయ పనిముట్లు అందచేయడం జరిగిందన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

జర్నలిస్టు తులసి చందుకు రక్షణ కల్పించాలి

ప్రజాశక్తి - బేతంచెర్ల

మహిళా జర్నలిస్ట్ తులసి చందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని ఎమ్మార్పీఎస్ డోన్ నియోజకవర్గం అధ్యక్షులు లక్కీ సత్యం మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు బేతంచెర్ల మండల కేంద్రంలోని శేషారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం ఎమ్మార్పీఎస్ బేతంచర్ల మండల అధ్యక్షులు మాధవ స్వామి మాదిగ అధ్యక్షతన చేపట్టారు. మద్దిలేటి మాదిగ, రాజు మాదిగ, మధు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన పాఠశాల ఉపాధ్యా యులను మంగళవారం ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు కోటయ్య,విద్యా కమిటీ చైర్మన్ అబ్దుల్లా లు బదిలీ అయిన ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్,రూతమ్మ,ప్రతాప్,ప్రసాద్,జయ్యన్న,శకీర్,బురాoద్దీన్‌బాబా,సంజమ్మ,సువర్ణలను శాలువ,పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమెంటోలను అందజేసారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు కోటయ్య మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడంలో వారి కృషి వెల కట్టలేనిదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం

ప్రజాశక్తి - ప్యాపిలి


రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారి వాణిశ్రీ అన్నారు. నల్లమేకల పల్లి గ్రామములో ఫ్యామిలీ ఫిజిషియన్ విధానం ద్వారా వైద్యపరీక్షలు, చికిత్స అందించి, గ్రామములో జరిగే లెప్రసీ కేసు డిటెక్షన్ కంపెయిన్ ప్రోగ్రామ్‌ను మానిటర్ చేసి ఇంటింటికి తిరిగి మార్క్ చేయడం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది యశోద, నందీశ్వరమ్మ, శ్రీనివాస రెడ్డి, ఆశ శిరీష పాల్గొన్నారు.

గిరిజనులకు జీవనోపాధి కల్పించాలి : బిఎస్‌పి

ప్రజాశక్తి - పాములపాడు

వేంపెంట చెంచు కాలనీ గిరిజనులకు జీవనోపాధి కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ నందికొట్కూర్ అసెంబ్లీ ఇన్చార్జి ఎల్ స్వాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు చెంచు కాలనీ సమస్యలను ఆయన పరిశీలించారు. గిరిజనులకు పక్కా గృహాలు ప్రభు త్వం నిర్మించి ఇవ్వాలని, జీవనోపాధి కోల్పోయారని వారికి జీవనోపాధి కల్పించాలని ఆయన కోరారు. వ్యాధులతో బాధపడే వారికి ప్రభుత్వం మందులు పౌష్టికాహారాన్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు.


మాట్లాడుతున్న బిఎస్‌పి నాయకులు

అభివృద్ధి పనులను ప్రజలకు చేరవేయండి

వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ టిఇ దినేష్ గౌడ్

ప్రజాశక్తి-డోన్

డోన్ నియోజకవర్గంలో మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరవేయాలని డోన్ నియోజకవర్గ వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ టిఇ దినేష్ గౌడ్ అన్నారు. మంగళవారం డోన్ పట్టణంలోని 1వ వార్డు కౌన్సిలర్ ఎస్ఎండి జాకీర్ హుస్సేన్, 31వ వార్డు కౌన్సిలర్ పాలుట్ల మీనాక్షి, 32వ వార్డు కౌన్సిలర్ దారా హరినాథ్ రెడ్డిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డోన్ నియోజకవర్గ వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ టిఇ దినేష్ గౌడ్ మాట్లాడుతూ వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. మంత్రి బుగ్గన చొరవతో అంచెలంచలుగా నియోజకవర్గంలో జరిగిన పనులను ప్రజలకు తెలపాలని వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్లకు, కో కన్వీనర్లు గృహసారథులు, వార్డు సోషల్ మీడియా వారియర్స్‌కి తెలియజేశారు. డోన్ పట్టణ సోషల్ మీడియా మహేంద్రనాయుడు,ఆలా ఈశ్వర్, విజయ్, వెంకటేష్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిఇ దినేష్ గౌడ్

రూ.2.93 లక్షల ఎరువుల అమ్మకాలు నిలిపివేత

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో శ్రీలక్ష్మి నరసింహ ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ దుకాణాన్ని వ్యవసాయశాఖ సహాయ సంచాల కులు రామ్మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి రంగనేతాజీ మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక ఎరువుల దుకాణంలోని బిల్ పుస్తకాలు, ఓ లైసెన్స్ పత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని కారణంగా దుకాణంలోని రూ.2.93 లక్షల విలువైన ఎరువులు అమ్మకాలను నిలిపిచేయడం జరిగిందని ఏడీఏ తెలియజేశారు. సరైన పత్రాలు అందజేసే వరకు ఎరువుల విక్రయాలను నిలిపేశామన్నారు. ఎరువుల దుకాణ యజమానులు సరైన పత్రాలు ఉంచుకుని వ్యాపారం చేయాలని లేకుంటే చర్యలు తప్పవని ఏడీఏ హెచ్చరించారు.


రికార్డులను తనిఖీ చేస్తున్న ఏడిఏ రామ్మోహన్‌రెడ్డి

డిజిటల్ ఐజేషన్‌పై వైద్యాధికారులకు అవగాహన


అవగాహన కల్పిస్తున్న జిల్లా వైద్య ఉన్నతాధికారులు

ప్రజాశక్తి - ఆత్మకూర్

డిజిటల్ ఐజేషన్‌పై వైద్యాధికారులకు ఆత్మకూర్ మండల పరిషత్ పరిషత్ కార్యాలయం ఆవరణమునందు మంగళవారం నాడు అవగాహన కల్పించారు. యుఐపి విన్ పోర్టల్ ప్రోగ్రాం ట్రైనింగ్ కోర్స్‌ను నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, జిల్లా యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ఓ ప్రభావతి ఆదేశాల మేరకు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కాంతారావు నాయక్ ఆధ్వర్యంలో వివిధ అంశాలపై మండల స్థాయి వైద్యాధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పుట్టిన అప్పటినుండి ఐదు సంవత్సరాల వరకు వేయించుకునే వ్యాక్సిన్‌ను యువిన్ పోర్ట్రోలో చేసి వారికి వెంటనే సర్టిఫికెట్లను ఇచ్చుట కొరకు యువిన్ ప్రోగ్రామ్ ట్రైనింగ్‌ను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి

మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ చైర్మన్

ప్రజాశక్తి - నందికొట్కూరు

ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి అని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం నాడు నందికొట్కూరు పట్టణంలోని జై కిసాన్ పార్కు నందు మున్సిపల్ కమిషనర్ పి.కిషోర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై చర్చించిన మున్సిపల్ కౌన్సిలర్‌లు పరిష్కారించే దిశగా అధికారులు పని చేయాలని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యపై కౌన్సిలర్ లాలు ప్రసాద్ లేవనెత్తగా చర్యలు తీసుకుంటామని ఏఎస్ఐ సుబ్బారెడ్డి చెప్పారు. పలు అంశాలపై కౌన్సిలర్లు మాట్లాడారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు అర్షపోగు ప్రశాంతి, యం.రబ్బాని, కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్, కేశవరెడ్డి శ్రీనివాస రెడ్డి, కౌన్సిలర్ లు తదితరులు పాల్గొన్నారు.


కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

విద్యార్థుల నమోదు పెంచేందుకు కృషి

ప్రజాశక్తి - చాగలమర్రి

విద్యార్థుల నమోదు పెంచేందుకు అందరూ తమ వంతు కృషి చేయాలని హెచ్‌ఎం డ్యాని జాన్సన్ కోరారు. మండలం లోని డి.కొత్తపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం డ్యాని జాన్సన్ అధ్యక్షతన తల్లి దండ్రుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు డ్యాని జాన్సన్ జగనన్న విద్యార్థులకు అందిస్తున్నా అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక, ఆణిము త్యాలు, మొదలగు వాటిని గురించి వివరించారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ ఓబులపతి, ఉపాధ్యాయులు మదన గోపాల్, రమేశ్ బాబు, సచివాలయ వెల్ఫేర్ తులసి , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** విద్యార్థులను సకాలంలో పాఠశాలకు పంపించాలని ఎంఈఓ సుభాన్ విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. మంగళవారం పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు మధుసూదన్ రావు అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుభాన్, ప్రధానోపా ధ్యాయులు మధుసూదన్ రావు మాట్లాడారు. పిల్లలను పాఠశాలలకు పంపించాలని విద్యార్థులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు చేపడతామన్నారు. లక్ష్మాపురం గ్రామంలోని ఎంపియుపి తెలుగు మీడియం, ఎంపీయుపి ఉర్దూ మీడియం పాఠశాలలో, నెహ్రూనగర్ ఎంపీపీ పాఠశాలలో తల్లిదండ్రుల విద్యా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యా యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌ఎం


తల్లిదండ్రుల కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ సుభాన్

ప్రజా సంక్షేమానికే గడపగడపకు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గడివేముల

ప్రజా సంక్షేమం కోసమే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు మండలంలోని గడిగరేవుల గ్రామంలో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తూ, అర్హులై ఉండి ఇంకెవరికైనా పథకాలు రాకుంటే వారి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాబోయే ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని ప్రజలను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఆర్ బి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ నాగ మద్దమ్మ, తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప, సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ గోదాప్రసాద్, భోగేశ్వర ఆలయ చైర్మన్ సునీల్ కుమార్ రెడ్డి, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తున్న దృశ్యం

తాగునీటి ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచాలి : డిపిఒ


అధికారులతో మాట్లాడుతున్న డిపిఒ

ప్రజాశక్తి - బేతంచర్ల

మండలంలోని గ్రామాలలో ప్రజలు వినియోగిస్తున్న తాగునీటి ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా పంచాయతీ అధికారి మంజుల సంబంధిత అధికారులకు సూచించారు. మండలంలోని ఆర్ఎస్ రంగాపురం, సిమెంట్ నగర్, బుగ్గాన పల్లి తండా, బుగ్గాన పల్లి గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయలను మంగళవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఒ మంజుల మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ట్యాంకులు, వీధులు, డ్రైనేజీ కాలువలు శుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆయా గ్రామపంచాయతీ ప్రజలను సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు సూచనలు ఇస్తూ అప్రమత్తం చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుమ్మగల రాజు, ఎస్తేరమ్మ సచివాలయ సిబ్బంది గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్ రోడ్డుకు బుగ్గన మార్గ్‌గా నామకరణం

- మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణంలోని రైల్వే స్టేషన్ రహదారికి బుగ్గన మార్గ్‌గా పేరుతో నామకరణం చేసినట్లు డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ భవనంలో కౌన్సిల్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ మాట్లాడుతూ అజెండాలోని 23 అంశాలకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని రైల్వే స్టేషన్ రహదారిని 60 అడుగుల రోడ్డుగా మార్చి బీటీ రోడ్డు వేయడం జరిగిందన్నారు. మున్సిపల్ నూతన కార్యాలయ భవనం ఆవరణంలో పచ్చదనం పెంపొందించేందుకు తీర్మానం చేసినట్లు తెలిపారు. ఐసిడిఎస్ కార్యాలయం మరమ్మత్తులు చేసి పెయింటింగ్ వేయించేందుకు ఆమోదం తెలిపారు. మున్సిపల్ కమిష నర్ వెంకట రామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ లు కొత్రికె. హరికిషన్,ఎస్ఎండి.జాకీర్ హుస్సేన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వైఎస్ఆర్ రఫీ, కుమ్మరి రాజు, కౌన్సిలర్లు,అధికారులు పాల్గొన్నారు.




కౌన్సిల్ సభ్యులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

భూముల ఆక్రమణలను ఆపండి

- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ

ప్రజాశక్తి-డోన్

గుడి సేవా ట్రస్టు పేర్లతో ప్రభుత్వ భూములు స్వాహా చేస్తున్నారని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రంగ నాయకులు, పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్‌లు మండి పడ్డారు. మంగళవారం నాడు వారు కర్నూలులోని బిర్లా కంపౌండ్‌లోని సమీపంలోని ఉమ్మడి కర్నూలు జిల్లా జాతీయ రహదారుల ఉన్నత అధికారి నాగరాజుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్ పట్టణంలోని గుడి ట్రస్ట్‌ల పేరుతో ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ భూములనే స్వాహా చేసి జేబులో నింపుకునే కార్యక్రమాల్లో బిజీ అవుతుంటే ఆర్ అండ్ బి అధికారులు మాత్రం చోద్యం చూస్తూ ఉన్నారని మండిపడ్డారు. డోన్ పట్టణ జాతీయ రహదారి పక్కన సాయిబాబా గుడి పరిధిలోని జాతీయ ఎన్ హెచ్ 7 పాత హైవే, జాతీయ 44వ రహదారి గా రహదారులకు సంబంధించిన భూమి ఆక్రమించి గుడి ట్రస్టు పేరుతో తాహశీల్దార్ భూమి పత్రాలు ఎలా మారుస్తారని వారు ప్రశ్నించారు. కబ్జాకి గురైన భూమిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు వెంకటస్వామి, మురళి, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు దొరపల్లె రాజు తదితరులు పాల్గొన్నారు.


వినతి పత్రం అందజేస్తున్న రంగనాయకులు,పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్